FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :192 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం- 04 - మార్చి - 2026

## ఇరాన్‌పై యుద్ధాన్ని బలవంతంగా రుద్దారు.. పాక్ రక్షణ శాఖ మంత్రి ఆగ్రహం



చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉన్నా బలవంతంగా యుద్ధాన్ని రుద్దారని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ అన్నారు.

దీని వెనుక జియోనిస్టు కుట్ర ఉందని చెప్పారు.

హైదరాబాద్: మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలపై పాకిస్థాన్ తొలిసారిగా స్పందించింది. చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉన్నా బలవంతంగా యుద్ధాన్ని రుద్దారని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ప్రాబల్యాన్ని పాక్ సరిహద్దుల వరకూ విస్తరించే లక్ష్యంతో రూపొందించిన విస్తృత జియోనిస్టు ఎజెండాలో ఇది భాగమని అన్నారు. ఈ కుట్రను పాక్ అర్థం చేసుకోవాలని అన్నారు. జియోనిజమ్‌తో (ఇజ్రాయెల్ జాతీయవాదం) మానవాళికి ముప్పు పొంచి ఉందని మంత్రి ఖవాజా ఆసిఫ్ అన్నారు. మిగతా..2లో

## తెలంగాణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



భారతీయ సంప్రదాయంలో రంగుల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్న కేసీఆర్

ఈ పండుగ జీవితంలో నూతనత్వానికి సంకేతమని ట్వీట్

ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్ష

హైదరాబాద్: హోలీ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంప్రదాయంలో రంగుల పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఇది మనుషుల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించే అద్భుతమైన వేదిక అని ఆయన కొనియాడారు. ఆకులు రాలే శిశిరం ముగిసి, ప్రకృతి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ వచ్చే ఈ పండుగ, సామాజిక జీవితంలో నూతనత్వానికి సంకేతమని కేసీఆర్ అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత నిరాశలో ఉన్న తెలంగాణ ప్రజల్లో ఈ హోలీ పండుగ సరికొత్త ఆశలను, మిగతా..2లో

## రాజ్యసభ స్థానాలు.. ఒకరికా ఇద్దరికా?



★నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

★రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా లేదా ఇద్దరికి ఇస్తారా అనేది రేపు తెలుస్తుందని ఆయన చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

▶▶సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం

▶▶ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం

▶▶సమావేశంలో పాల్గొన్న మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు



హైదరాబాద్: : సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు. మిగతా..2లో

## విద్యుత్ సంస్థలకు అభినందనలు

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని..

అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.



హైదరాబాద్, మార్చి 03: 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మిగతా..2లో

## 60 ఏళ్ల భక్తుడు- ఏడాదిలో 11,000 కి.మీ నడక- 400 దేవాలయాల సందర్శన



★దేవుళ్లపై అంచంచలమైన భక్తి కలిగి ఉన్న 60 ఏళ్ల వ్యక్తి

★ఏడాది వ్యవధిలో 400 ఆలయాలను సందర్శించిన వృద్ధుడు- దేవాలయాలు, సత్రాల్లో బస

ఢిల్లి : మనం ఏడాదిలో మహా అయితే ఓ 10 లేదా 20 సార్లు గుడికెళ్తాం. వేరే జిల్లా, రాష్ట్రంలోని తీర్థయాత్రలకైతే


## ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ

# భారతీయుల భద్రతపై ఆరా!

❖ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ

❖ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ

❖ ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ



ఢిల్లి : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్ అల్‌హమాద్‌కు ప్రధాని ఫోన్ చేసి మాట్లాడారు. ప్రస్తుత పరిణామాలపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్, కువైట్‌లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు. అటు ఇరాన్ యుద్ధంపై విదేశాంగశాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది. గల్ఫ్ ప్రాంతంలో ఈ పవిత్ర రంజాన్ మాసంలో పరిస్థితి ఇలా దిగజారడంపై ఆవేదన వ్యక్తంచేసింది. ఈ ప్రాంత భద్రత, స్థిరత్వంలో కీలక వాటా కలిగిన సమీప పొరుగు దేశంగా ఈ పరిణామాలు తమకు ఆందోళన కలిగిస్తున్నాటని పేర్కొంది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారతీయులు ఉన్నారనీ వారి భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించింది. మిగతా..2లో

## మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

# ఖమేనీ మృతిపై మోదీ మాట్లాడాలి

❖పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్



ఖమేనీ హత్యపై ప్రధాని మోదీ మౌనం వీడాలని వ్యాఖ్య

ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోదీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్ కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

**'ఈ ఘర్షణపై భారత్**

నైతికంగా, స్పష్టంగా వ్యవహరించాలి. అంతర్జాతీయ చట్టాల పరిరక్షణ, మానవ ప్రాణాల రక్షణ కోసం స్పష్టంగా మాట్లాడే ధైర్యం మనకు ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమత్వం, వివాదాలు శాంతియుత పరిష్కారంపై ఆధారపడి ఉంది. ఎప్పటికీ అదే విధంగా కొనసాగాలి. ప్రపంచ వ్యవస్థను నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యకు ప్రధానమంత్రి మద్దతు ఇస్తారా? ప్రధాని మోదీ ఈ విషయంలో మాట్లాడాలి. ఇప్పుడైనా మౌనం వీడాలి. ఈ మౌనం ప్రపంచంలో భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది' అని రాహుల్ గాంధీ అన్నారు. మిగతా..2లో

## ప్రజలకు హోలీ శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్



★సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు

★చెడుపై మంచి గెలుపునకు సూచిక ఈ పండుగ అన్న సీఎం చంద్రబాబు

★సమత, మమతలకు హోలీ ప్రతీక అని పేర్కొన్న లోకేశ్

## భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్‌లో

# రూ.1.52 కోట్ల భారీ మోసం...


▶▶నకిలీ పత్రాలతో నిరుపేదల పేరిట పాలసీలు...

▶▶మరణ ధ్రువీకరణలతో కోట్లు కాజేసిన ముఠా....


▶▶అశ్వాపురం ఏజెంట్ల ఘరానా దందా బట్టబయలు...

▶▶పాలసీ క్లెయిమ్‌ల్లో భారీ అక్రమాలు..





కొత్తగూడెం//మర్చి 03(ఆకాంక్ష ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కోర్పొరేషన్ అఫ్ ఇండియా (ఎల్ఐసీ) బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం వెలుగులోకి రావడం




కలకలం రేపుతోంది. నకిలీ పత్రాలతో నిరుపేదల పేరిట ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకుని, ఆపై వారు మరణించినట్లుగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి క్లెయిమ్‌లు పొందిన ఘటనలో దాదాపు రూ.1.52 కోట్ల మేర నిధులు కాజేసినట్లు అంతర్గత విచారణలో తేలింది. వివరాల్లోకి వెళ్తే.. అశ్వాపురం మండలానికి చెందిన కొంతమంది ఏజెంట్లు ముఠాగా ఏర్పడి ఈ దందాకు పాల్పడినట్లు సమాచారం. మిగతా..2లో

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి



★జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

★ఈ నెల 5న తన కుమారుడి వివాహానికి రావాలంటూ ఆహ్వానం

★శుభాకాంక్షలు తెలిపిన జగన్

మొదటి పేజీ తరువాయి

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ప్రజలకు హోలీ శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

అమరావతి : హోలీ పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగను పురస్కరించుకుని ఈరోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తమ సందేశాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. 'హోలీ పర్వదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. చెడుపై మంచి గెలుపునకు సూచికగా 'కామ దహనం'తో ప్రారంభమయ్యే హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుంది. బంధుమిత్రులతో, సాటివారితో ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అని తన పోస్టులో పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ తన సందేశంలో.. 'వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరం హోలీ. చెడుపై గెలిచిన మంచికి సంకేతం హోలీ. సమత, మమతలకు చిహ్నంగా, పేదా, పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు చూడకుండా రంగుల్లో అంతా కలిసిపోయి ఆనందాలను పంచుకునే హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు' అని తెలిపారు.

## ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ భారతీయుల భద్రతపై ఆరా!

భారతదేశ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులు ఈ ప్రాంతంపై ఆధారపడి ఉన్నాయన్న విదేశాంగశాఖ.. ఇక్కడి అంతరాయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపుతాయని తెలిపింది. వాణిజ్య ఓడలపై దాడులను ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురు భారతీయులు మృతిచెందారని వివరించింది.

## విద్యుత్ సంస్థలకు అభినందనలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్ననానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

## ఇరాన్‌పై యుద్ధాన్ని బలవంతంగా రుద్దారు.. పాక్ రక్షణ శాఖ మంత్రి ఆగ్రహం

పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ దేశాన్ని ఏర్పాటు చేసిన నాటి నుంచీ నేటి వరకూ ఇస్లామిక్ ప్రపంచం ఎదుర్కొన్న ప్రతి యుద్ధం వెనుక జియోనిస్ట్ భావజాలం పాత్ర ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉందని అన్నారు. దాదాపు 100 ఏళ్లుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను జియోనిస్టు భావజాలమే నియంత్రిస్తోందని చెప్పారు. ప్రపంచంలోని శక్తిమంతమైన దేశాలు ఈ సిద్ధాంతానికి బందీలుగా మారాయని వ్యాఖ్యానించారు. అఫ్గానిస్థాన్, ఇరాన్, భారత్‌లు కేంద్రంగా ఉన్న ఎజెండాకు పాక్ టార్గెట్ అవుతుందని కూడా మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. అన్ని వైపులా శత్రువులు చుట్టుముడతారని అన్నారు. చివరకు పాక్ ఒక సామంత రాజ్యంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అయితే, పాకిస్థాన్ సైనిక, అణు శక్తిని ప్రపంచమంతా గుర్తించిందని కూడా పాక్ మంత్రి చెప్పారు. పాక్ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అమరులైన ప్రతి ఒక్కరికీ దేశం రుణపడి ఉంటుందని మంత్రి అన్నారు. పాక్ ఎప్పటికీ శక్తిమంతంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

విశ్వాసాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా సహోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని, ఈ రంగుల వేడుక అందరి నడుమ ఆప్యాయతలను మరింతగా విరజిమ్మాలని కేసీఆర్ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రకృతిలో వచ్చే మార్పుల వలెనే ప్రజల జీవితాల్లో కూడా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు.

## పశ్చిమాసియాలో తీవ్ర రూపం దాల్చుతున్న యుద్ధం

ఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. క్షిపణులు, బాంబుల వర్షంతో భీతావాహ వాతావరణం నెలకొంది. బహ్రెయిన్, దుబాయ్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, అబుధాబి తదితర దేశాల్లో ఎప్పుడు, ఎటు వైపు నుంచి బాంబుల వర్షం కురుస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఆయా దేశాల్లో అమెరికన్ స్థావరాలే కాకుండా నివాస సముదాయాలే లక్ష్యంగా కూడా దాడులు జరుగుతున్నాయి.గల్ఫ్ దేశాల పరిధిలో దాదాపు 10 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. కువైట్ లో అత్యధికంగా 7 లక్షల మంది ఉంటున్నారు. బహ్రెయిన్ లో విద్యాలయాలు, కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు. దుబాయ్ లో బయట తిరగటం నిషేధించారు. ఖతార్ లో కంపెనీలు అన్ని మూత పడ్డాయి. కువైట్ లో నిరంతరం పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. ఎవరూ బయట తిరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, రాష్ట్రానికి చెందిన ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీ) అప్రమత్తమయ్యాయి. తగు సూచనలు జారీ చేస్తున్నాయి. యుద్ధం మరింత కాలం కొనసాగుతుందేమో అన్న భయంతో అక్కడ ఉన్న ప్రవాసాంధ్రులు స్వస్థలాలకు తిరిగి వచ్చేందుకు భారత రాయబార కార్యాలయాలను సంప్రదిస్తున్నారు. గా కడప జిల్లా బద్వేలులోని లక్కావారిపల్లెకు చెందిన నాగరాజు పని చేస్తున్నారు. ఆయన విధుల్లో ఉండగానే విమానాశ్రయం పై క్షిపణి దాడి జరిగింది. ప్రాణాలతో బతికి బయట పడ్డారు. 14 రోజులు ఎవరూ బయటికి రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. అన్ని పనులను నిలిపి వేశారని తెలిపారు. వారానికి సరిపడా సరుకుల్ని సిద్ధం చేసుకోమన్నారు: అనకాపల్లి జిల్లా నాతవరానికి చెందిన శెట్టి సతీశ్ 9 ఏళ్లుగా బహ్రెయిన్ లో ఉంటూ గల్ఫ్ ఫార్మసీలో పని చేస్తున్నారు. ఆయన నివాసానికి 2 కిలోమీటర్ల దూరంలో బాంబుల వర్షం కురిసింది. పొగ ఎగిసిపడుతూనే ఉందని అన్నారు. దాడుల సమయంలో ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తోందని తెలిపారు. సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించింది. వారానికి సరిపరడా సరుకుల్ని సిద్ధం చేసుకోమన్నారు. ఇక్కడ 50 వేల మంది వరకు తెలుగువారు ఉన్నారు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియక ఆందోళన చెందుతున్నామన్నారు. ఇక్కడి ఇండియన్ ఎంబసీ హెల్ప్ లైన్ నంబరు పెట్టి, మద్దతుగా నిలుస్తోందని అన్నారు. ఎప్పుడేం జరుగుతుందోననే ఆందోళన: నర్సీపట్నం చెందిన గోపాన శివప్రసాద్ బహ్రెయిన్ లోని అమెరికా ఎక్స్ ప్రెస్ కంపెనీలో పని చేస్తున్నారు. మేముంటున్న ప్రాంతానికి 6 కిలో మీటర్ల దూరంలో క్షిపణి, డ్రోన్ దాడులు హోరెత్తుతున్నారన్నారు. స్వస్థలానికి వచ్చేద్దామని బయలు దేరే సమయానికి డ్రోన్ దాడితో విమానాశ్రయం కూడా పాక్షికంగా దెబ్బ తింది. విమానాల రాకపోకల్ని నిలిపి వేశారు. ఎప్పుడేం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నామన్నారు. మేమున్న చోటే రాజమహేంద్రవరానికి చెందిన పలువురు ఉన్నారు. ఒకరికొకరం ధైర్యం చెప్పుకుంటూ ఉంటున్నామని అన్నారు. పెద్ద పెద్ద శబ్దాలు వినిపిస్తున్నాయి: శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన మునిరాజ్ అబుధాబిలోని గ్యాస్ కంపెనీలో పని చేస్తున్నారు. యుద్ధ విమానాలు భారీ శబ్దంతో పై నుంచి వెళ్తుంటే చాలా భయమేస్తోందన్నారు. మేం సిటీకి దూరంగా ఉన్నాం. పరిస్థితి చక్కబడితే కంపెనీ వారు స్వస్థలాలకు పంపిస్తామని చెబుతున్నారు. ఇక్కడి పరిస్థితిని తెలియజేసేందుకు ఫోన్లకు అనుమతి ఇవ్వడం లేదు. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని స్వస్థలాలకు తీసుకెళ్లాలి. బయటికి రావడం నిషేధించారు: శ్రీకాకుళానికి చెందిన విశ్వేశ్ దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నారు. "యుద్ధ వాతావరణం ఉండటంతో ఇక్కడ ప్రభుత్వం ఎవరిని కూడా బయటకు రావద్దని నిషేధాజ్ఞలు విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఇళ్లలేనే ఉండాలని అన్నారు. ఆదివారం అక్కడక్కడా బాంబులు పడ్డాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని" విశ్వేశ్ అన్నారు.నిరంతరం సైరన్ల మోత: డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన సాయి 2 ఏళ్లుగా కువైట్ లో పని చేస్తున్నారు. "యుద్ధ నేపథ్యంలో కువైట్ అధికారులు సైరన్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప ఎవరినీ బయటకు రానివ్వడం లేదు. మేముండే ముతాలాలో రాత్రి క్షిపణి శకలాలు పడ్డాయి. భయం భయంగా బతుకుతున్నామని" సాయి తెలిపారు. ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేస్తున్నాం: యుద్ధ తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీఎన్ టీ సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని ఎన్ ఆర్ ఐ టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ అన్నారు. సౌదీ అరేబియాలోని ప్రవాసాంధ్రులను ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ తగు సూచనలు ఇస్తున్నామన్నారు. అబుధాబిలో చిక్కుకున్న వారిని ఒమన్ వరకు వాహనాల్లో తీసుకెళ్లి అక్కడి నుంచి విమానాల్లో హైదరాబాద్ కు 200 మందిని తరలించామన్నారు.

# భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్‌లో రూ.1.52 కోట్ల భారీ మోసం...

మొదటి పేజీ తరువాయి

ఎల్ఐసీ నిబంధనల్లో ఉన్న లోపాలను ఆసరాగా చేసుకుని ముందుగా నిరుపేదల వ్యక్తిగత వివరాలను సేకరించారు. అనంతరం నకిలీ ఆధార్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర అవసరమైన డాక్యుమెంట్లతో పాలసీలు జారీ చేయించారు.కొద్ది కాలం ప్రీమియంలు చెల్లించిన తరువాత, పాలసీదారులు మరణించినట్లు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి క్లెయిమ్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. క్లెయిమ్ ప్రక్రియలో అవసరమైన ఫీల్డ్ వెరిఫికేషన్, స్థానిక నిర్ధారణలు సరైన విధంగా జరగక పోవడం వల్ల ఈ మోసం సులభమైందని భావిస్తున్నారు.క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారా? లేకపోతే కొందరి సహకారం ఉందా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ పాలసీదారులు క్లెయిమ్ కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుండగా, ఇంత పెద్ద మొత్తంలో క్లెయిమ్‌లు ఎలా ఆమోదం పొందాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అంతా జరిగిపోయిన తర్వాతే బ్రాంచ్ నిర్వాహకులకు అసలు విషయం తెలిసినట్లు



సమాచారం. ఇటీవల నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో అసంగతులు బయట పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే సంబంధిత ఏజెంట్లపై అనుమానాలు వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నకిలీ పత్రాల సృష్టిలో ఎవరి పాత్ర ఉందో, క్లెయిమ్ ఆమోద ప్రక్రియలో ఎవరైనా సిబ్బంది సహకరించారా అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. మోసానికి పాల్పడిన నిందితుల ఆస్తులను గుర్తించి రికవరీ చర్యలు చేపట్టే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.ఇంత భారీ మొత్తంలో నిధులు పక్కదారి పడినా ఉన్నతాధికారులు ఎందుకు ముందుగానే గుర్తించలేకపోయారన్నది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అంతర్గత పర్యవేక్షణ వ్యవస్థలో లోపాలున్నాయా? లేకపోతే క్రమబద్ధమైన తనిఖీలు జరగలేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. భద్రాచలం బ్రాంచ్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్న వార్తలతో పాలసీ దారుల్లో ఆందోళన నెలకొంది. తమ పెట్టుబడులు, భవిష్యత్ భద్రతపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని నమ్మకాన్ని పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం అసలు వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

# మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది- ఖమేనీ మృతిపై మోదీ మాట్లాడాలి

మొదటి పేజీ తరువాయి

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ ఆందోళన

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య పెరుగుతున్న ఘర్షణలపై రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సున్నితమైన ప్రాంతాన్ని పెద్ద యుద్ధానికి దారి తీసే పరిస్థితి వైపు నెట్టివేస్తున్నాయని అన్నారు. భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు ఈ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని పేర్కొన్నారు. ఇరాన్ , ఇతర పశ్చిమాసియా దేశాలపై చేస్తున్న దాడులను ఖండించాల్సిందే అని చెప్పారు. ఇది మరింత హింసకు దారి తీస్తుందని తెలిపారు. సంభాషణ, సహనం మాత్రమే శాంతికి మార్గమని రాహుల్ గాంధీ అన్నారు.

**ప్రధాని మోదీ మౌనం వీడాలంటూ సోనియా వ్యాఖ్య**

ఖమేనీ లక్ష్యంగా చేసిన హత్యపై నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా



స్పందించారు. మౌనంగా ఉండటం అనేది తటస్థ వైఖరి కాదని, పరాజయమని అన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన భారీ దాడిని ప్రధాని మోదీ విస్మరించారని ఆరోపించారు. కేవలం యూఏఈపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సంపదేహంగా మద్దతు ప్రకటించారని అన్నారు. హత్యకు కేవలం 48 గంటల ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారని తెలిపారు. నాలుగో రోజు కూడా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ అధికారిక మీడియా భవనం సహా క్షిపణులు, రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానికదాడులు చేశాయి. ఇక ఇరాన్‌లో ఇప్పటి వరకు 787మంది మృతి చెందారు. ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేస్తూనే ఉంది. అమెరికా సైనిక స్థావరాలపై లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇదిలా ఉండగా హర్మూజ్ జలసంధిని మూసివేసినట్లు ప్రటించింది. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా భూతలదాడులు చేపట్టింది. హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో సహా ఆయుధ నిల్వ కేంద్రాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ వైమానిక స్థావరం దిశగా డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. దాడులు ఆపకుంటే ప్రతీకారచర్యలు తీవ్రంగా ఉంటాయని హెజ్బొల్లా హెచ్చరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 52మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. మరో 154 మంది గాయపడ్డారని వెల్లడించింది.

# రాజ్యసభ స్థానాలు.. ఒకరికా ఇద్దరికా?

మొదటి పేజీ తరువాయి




హైదరాబాద్, మార్చి 3: రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా లేదా ఇద్దరికి ఇస్తారా అనేది రేప్(బుధవారం) తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

**మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం..**

నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# 60 ఏళ్ల భక్తుడు- ఏడాదిలో 11,000 కి.మీ నడక 400 దేవాలయాల సందర్శన

మొదటి పేజీ తరువాయి

ఇంకా తక్కువ సార్లే వెళ్లాం. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన 60 ఏళ్ల భక్తుడు ఏడాది వ్యవధిలో 400 గుడులను సందర్శించాడు. అందుకోసం 11,000 కి.మీలు నడిచాడు. అంతలా దైవ భక్తిని చూపించిన వ్యక్తి గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**ఆరు పదుల వయసులో చలాకీగా**

సుందర్‌లాల్ స్వస్థలం విదిష జిల్లాలోని ఖేర్వా హాత్ గ్రామం. ఆయన దైవ భక్తుడు. ఏడాది వ్యవధిలో ఆయన అయోధ్య రామమందిరం, కాశీ సహా 400 గుడులను సందర్శించాడు. ఈ మతపరమైన తీర్థయాత్రలకు కాలినడకనే వెళ్తున్నాడు. 60 ఏళ్ల వయసులో కాళ్లు, మోకాలు నొప్పులతో చాలా మంది ఇంట్లో కూర్చొంటున్న సమయంలో సుందర్‌లాల్ మాత్రం అందుకు భిన్నం. ఆరు పదులు ఏజ్‌లోనూ యువకుడిలా నడుస్తూ దైవ దర్శనాలు చేసుకుంటున్నాడు.

**ఏ సీజన్ అయినా డోంట్ కేర్!**

వయసు పైబడినా పర్వతారోహణలు, ఎండ, చలితో సహా వివిధ వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సుందర్‌లాల్ తన మతపరమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఉత్తర హిమాలయ ప్రాంతాల కఠినమైన చలి అయినా, దక్షిణ భారతదేశంలోని మండే ఎండలైనా అతని ప్రయాణ వేగం ఎప్పుడూ తగ్గలేదు. అంతటి వయసులోనూ 11,000 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం సుందర్‌లాల్ అజేయమైన సంకల్ప శక్తికి, దేవునిపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని చెప్పొచ్చు. సుందర్‌లాల్ భక్తి ప్రయాణం ప్రాథమిక లక్ష్యం దేవాలయాలను సందర్శించడమే కాదు. దేశ ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని దగ్గర నుంచి పరిశీలించడం కూడా.

దేవుళ్లపై అంచంచలమైన భక్తి కలిగి ఉన్న 60 ఏళ్ల వ్యక్తి

అయితే ఇన్ని వేల కిలోమీటర్ల మతపరమైన పాదయాత్రలో సుందర్‌లాల్ ఒక్క రూపాయి కూడా ఎప్పుడూ ఖర్చు చేయలేదు. నడుస్తున్నప్పుడు దారి మధ్యలో భక్తులు, గ్రామస్థులు అందించే అహారాన్ని తింటాడు. అలాగే దేవాలయాలు, ధర్మశాలలు, సత్రాల్లో రాత్రివేళల్లో బస చేస్తాడు. సుందర్‌లాల్ ప్రతి రోజు ఉదయం 3-4 గంటలకు నడకను ప్రారంభిస్తాడు.

**'ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని ఎప్పూడూ ఊహించలేదు'**

ఏడాది క్రితం తన మతపరమైన ప్రయాణం ప్రారంభమైందని సుందర్‌లాల్ తెలిపాడు. దేవుడిని ఆరాధించాలనే బలమైన కోరిక తనను ఇంటి నుంచి బయలుదేరడానికి ప్రేరేపించిందని వెల్లడించాడు. తాను ఇంత సుదీర్ఘ ప్రయాణం చేస్తానని ఎప్పుడూ ఊహించలేదన్నాడు. కానీ దేవుని దయ వల్ల అన్నీ సాధ్యమేనని అభిప్రాయపడ్డాడు. తనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారని, వారి నుంచి తాను ఈ ప్రయాణం కోసం ఆర్థిక సహాయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఈ ప్రయాణాన్ని పూర్తిగా దేవుడి మీద బారం వేసి కొనటాగిస్తున్నానని అన్నాడు.

అయోధ్యలో ఎక్కువ రోజులు ఉన్నాను : సుందర్‌లాల్

"మధ్యప్రదేశ్‌లోని స్థానిక దేవాలయాల సందర్శనతో నా ప్రయాణం ప్రారంభం అయ్యింది. ఆ తర్వాత ఉత్తర భారతదేశం వైపునకు ప్రయాణం సాగించాను. అయోధ్యలోని రామాలయాన్ని సందర్శించడం నాకు కొత్త శక్తి లభించినట్లైంది. కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నాను. అక్కడ గంగానదిలో స్నానం చేశాను. చాలా రోజులపాటు అయోధ్యలోనే ఉన్నాను. అక్కడ స్థానిక భక్తులు నాకు ఆహారం పెట్టారు" అని సుందర్‌లాల్ తెలిపాడు.

ఏడాది వ్యవధిలోనే 400 గుడులను సందర్శించిన భక్తుడు

'దేవుడి దయతో ఆరోగ్యం, శక్తి లభించింది'

సుందర్‌లాల్ ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని మధుర నుంచి రాజస్థాన్‌లోని ప్రసిద్ధ ఖాతు శ్యామ్ ఆలయం వైపునకు నడుస్తున్నాడు. "ఖాతు శ్యామ్‌జీని సందర్శించిన తర్వాత ఓంకారేశ్వర్ ఆలయాన్ని దర్శించుకుంటాను. నాకు ఎటువంటి ప్రణాళికలు లేవు. దేవుడు తీసుకెళ్లినంత దూరం నడుస్తూనే ఉంటాను. రోజుకు 30 కిలోమీటర్లు నడుస్తున్నాను. ఇంత వయసులో ఈ ప్రయాణం సవాల్‌తో కూడుకున్నదే. దేవుడి దయ నన్ను ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంచింది" అని సుందర్‌లాల్ వెల్లడించాడు.

# ఢిల్లీ కేసులో క్లీన్‌చిట్.. తిరుమల యాత్రకు సిద్ధమైన కల్వకుంట్ల కవిత

మొదటి పేజీ తరువాయి

5న అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి

6న తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కుల చెల్లింపు

తిరుమల పర్యటన తర్వాత

రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేసే అవకాశం

రెండు నెలల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానని ఇప్పటికే ప్రకటన

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు. ఆమె పర్యటన



వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు. అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.

# సంపాదకీయం

## తెలంగాణ హృదయంలో ఓ మౌన గానం!

హైదరాబాద్ పాత గల్లీల్లో బిర బిరా నడిచే అడుగుల సడుల కంటే, బిగ్గరగా అరిచే మాటల కంటే మౌనాలే ఎక్కువగా వినిపిస్తాయి! ఆ మౌనాల మధ్య ఒక కిటికీ నెమ్మదిగా తెరుచుకుంటుంది. అది బయట ప్రపంచాన్ని చూడటానికి కాదు, లోపల బంధించబడిన ఒక స్త్రీ మనసును మనకు చూపించటానికి. ఆ కిటికీ పేరు జిలానీ బానో.ఉర్దూ సాహిత్యంలో జిలానీ బానో ఒక శకాన్ని సృష్టించారు. హైదరాబాద్ నగర చారిత్రక, సాంస్కృతిక మూలాల నుంచి మొలకెత్తిన ఆమె రచనలు స్త్రీ జీవితం, దేశ విభజన కలిగించిన వేదన, మధ్యతరగతి సంఘర్షణలను ప్రతిబింబిస్తాయి. ఆమె కేవలం నవలలు, కథలు మాత్రమే రాయలేదు, జీవితాన్ని కాగితంపై చిత్రించారు. ఆమె సృష్టించిన ప్రతి పాత్ర, ప్రతి దృశ్యం, ప్రతి సంభాషణ అన్నీ వాస్తవంగా జరిగినట్టు అనిపించే సహజత్వం తన రచనల ప్రత్యేకత. అదే ఆమెను ఉర్దూ సాహిత్యంలో సజీవంగా నిలబెట్టింది. 20వ శతాబ్దపు ఉత్తరార్ధంలో భారత ఉర్దూ కథా సాహిత్యానికి కొత్త దిశను చూపిన రచయిత్రులలో జిలానీ బానో ప్రముఖులు. ఆమె అసలు పేరు జైనత్ సాజిదా. జిలానీ బానో 1936 జూలై 14న ఉత్తరప్రదేశ్‌లోని బదాయూన్‌లో జన్మించారు. బానో తండ్రి హైరత్ బదాయూని ప్రసిద్ధ ఉర్దూ కవి. దక్కన్ సంస్కృతి, నిజాం కాలపు హైదరాబాద్ వాతావరణం ఆమె మనసులో లోతైన ముద్ర వేసింది. ఈ వాతావరణమే రచనలలో పదే పదే ప్రతిధ్వనించింది. చిన్నప్పటి నుంచే సాహిత్యం పట్ల ఎంతో మక్కువ కలిగిన జిలానీ బానోకు ఉర్దూ కవిత్వం, కథలంటే ఎంతో ఇష్టం. తండ్రి ద్వారా ఉర్దూ సాహిత్యంతో ఆమెకు పరిచయమేర్పడింది. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన బానో ఉర్దూ భాషలో ఉన్నత విద్య అభ్యసించారు. 1950 దశకంలో సాహిత్య రచన ప్రారంభించారు. మొదట కవితలు, తర్వాత కథలు రాశారు. అప్పటి ఉర్దూ సాహిత్య సంస్కరణ ఉద్యమాల ప్రభావం బానో రచనలపై కనిపిస్తుంది. ప్రగతిశీల రచయితల సంఘంతో సాన్నిహిత్యం ఆమె రచనా విధానాన్ని ప్రభావితం చేసింది. ప్రముఖ రచయితలైన సాదత్ హసన్ మంటో, ఇస్మత్ చుగ్తాయి తదితరుల రచనలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. బానో తన సాహిత్య ప్రయాణంలో అనేక విశిష్ట నవలలు, కథా సంకలనాలు, వ్యాసాలు రాశారు. ఆమె రచనలు ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్, తెలుగు సహా పలు భాషల్లోకి అనువాదమయ్యాయి. జిలానీ బానో సాహితీ యాత్రలో 'ఐవాన్‌ఎగజల్' ప్రత్యేకమైనది. ఈ రచన ఉత్తమ నవలగా ఎంపికై ఆమెకు సాహిత్య అకాడమీ అవార్డు తెచ్చిపెట్టింది. 'పాత హవేలీల గోడలు పగిలిపోతున్నప్పుడు వాటితో పాటు కూలిపోయింది ఒక ఆధిపత్య సంస్కృతి. కానీ ఆ గోడల మధ్య ఇంకా ఊపిరి తీసుకుంటూనే ఉన్నది ఒక జ్ఞాపకం!' ఆ జ్ఞాపకాలనే ఆమె తన నవల ఐవాన్‌ఎగజల్‌లో సంగీతంలా పలికించింది. ఇది కేవలం ఒక కుటుంబ గాథ కాదు, తెలంగాణలో మార్పుల గాథ. సామంతపు నీడలు పొడవుగా పడినప్పుడు మధ్యతరగతి ఆశలు ఎలా మొలిచాయో ఆమె నవల చెబుతుంది. ఇక 'బేగమాత్ కే ఆంసూ' రచన స్త్రీల అంతర్యాత్రను, పురుషాధిక్య సమాజంలో వారి నిస్సహాయతను పరిశీలించే నవల. 'ఇస్ బస్తీ కే లోగ్' హైదరాబాద్ పాతనగర మురికివాడల జీవితాన్ని చిత్రించిన నవల. ఇక జిలానీ బానో కథా సంకలనాల విషయానికి వస్తే... పత్తర్ కీ ఆవాజ్, దర్ద్ కే ఫూల్, రాత్ కే బాద్, మీరార్ ఏ ఖయాల్, కహానియాన్ ముఖ్యమయినవి. వీటితో పాటు బానో అనేక వ్యాసాలు రాశారు. ఆమె కథల్లో స్త్రీలు మౌనంగా ఉండరు, వాళ్లు ప్రశ్నిస్తారు.. అది కూడా మౌనంగా! పరదా ఒక గుడారం కాదు, ఒక గోడ కాదు, ఒక అద్దం. ఆ అద్దంలో వాళ్లు తమను తాము చూసుకుంటారు. వారి కళ్లలో ఒక చిన్న వెలుగు ఉంటుంది. అది తిరుగుబాటు కాదు, కానీ తలవంచని ఆత్మగౌరవం. తెలంగాణ గ్రామాల్లో భూమి కోసం పోరాడిన మహిళలను, హైదరాబాద్ పాతబస్తీలో గౌరవం కోసం పోరాడిన వనితలను జిలానీ బానో తన కథల ద్వారా మనకు పరిచయం చేస్తారు. ఆమెకు సాహిత్య అకాడమి అవార్డుతో పాటు సోవియెట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు, పద్మశ్రీ పురస్కారం లభించాయి. ఆమె రాసిన 'నర్సయ్యా కీ బావ్డీ' కథను ఆధారం చేసుకుని శ్యాం బెనెగల్ 'వెల్డన్ అబ్బా' సినిమా తీశారు. నాటి హైదరాబాద్ నగరంలోని అణచబడిన స్త్రీల హృదయపు నిశ్శబ్ద గుండె చప్పుడును తన రచనల్లో జిలానీ బానో చిత్రించారు. ఆమె రచనల్లో సంస్కృతుల మధ్య వెలిసిన గోడలు, స్త్రీ పురుషుల నడుమ అన్యాయం చూస్తాం. కానీ అదే వెలుగులో మనం 'మార్పు అనివార్యం' అని కూడా చూస్తాం. జిలానీ బానో దృష్టిలో అస్తిత్వం అంటే ఒక స్త్రీ తన కథను చెప్పగలిగే హక్కు. ఒక నగరం తన గాయాలను దాచుకోకుండా చూపించగలిగే ధైర్యం. ఒక సంస్కృతి తన పాత ముసుగులను విప్పి కొత్త వెలుగులో నిలబడగలిగే నిబద్ధత. హైదరాబాద్ పాత హవేలీలో ఒక దీపం ఇన్నేళ్ళూ వెలిగింది. ఆ వెలుగు అందరి కంటికి అంతగా కనిపించకపోయినా మనసుకు మాత్రం దారి చూపుతుంది.

# ఇరాన్‌తో యుద్ధం.. అమెరికా అసలు లక్ష్యం వేరు!



ఇరాన్‌లో నాయకత్వ మార్పే లక్ష్యంగా ఎలాంటి కవ్వింపు లేకపోయినా అమెరికా, ఇజ్రాయెల్ కూడబలుక్కుని యుద్ధానికి దిగాయి. బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లతోపాటు అనేక ఖరీదైన అత్యాధునిక ఆయుధాలతో దాడి చేసి ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తుడిచిపెట్టాయి. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పైన, చమురు సంపన్న గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాల మీద ఇరాన్ దాడులు చేసింది. యుద్ధం తీవ్రతరమవుతూ మున్ముందు మరింత భారీ ప్రాణనష్టాన్నీ, ఆస్తి నష్టాన్నీ తెచ్చిపెట్టనుంది. విధ్వంస, బీభత్సాలను సృష్టించనుంది. కాల్పులు విరమించి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా పట్టించుకోని అమెరికా, ఇజ్రాయెల్.. సామ్రాజ్య విస్తరణ, ప్రపంచాధిపత్యం కోసమే ఆరాటపడుతున్నాయి. శాంతియుత ప్రయోజనాలకు, పౌర విద్యుత్ అవసరాలకు మాత్రమే అణు ఇంధన శుద్ధి సామర్థ్యాన్ని సమకూర్చుకుంటున్నామని ఇరాన్ మొదటి నుంచీ చెబుతోంది. కానీ, ఈ ముసుగులో ఆ దేశం అణ్వస్త్ర తయారీకి కావాల్సిన యురేనియంను సిద్ధం చేస్తోందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్‌తో కలసి అమెరికా దాడికి దిగింది. కానీ, అమెరికా అసలు లక్ష్యం వేరు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పశ్చిమాసియాలోని చమురు నిల్వలే చోదక శక్తులు. ఆ నిల్వలను తమ గుప్పిట్లోకి తీసుకోవాలని అమెరికా లక్షిస్తున్నా, దానికి ఇరాన్ నుంచి గట్టి ప్రతిఘటన ఎదురవుతోంది. చమురు నిల్వలపై నియంత్రణ సాధించడం ద్వారా చైనా, ఇండియా, ఆగ్నేయాసియా, ఐరోపా వంటి ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలను అదుపు చేసి, తన ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని అమెరికా ఆశిస్తోంది. ముఖ్యంగా చైనా ఎదుగుదల వల్ల తన ప్రాధాన్యం తగ్గుతోందని అమెరికా గుర్తించింది. అందుకే ప్రపంచాధిపత్యం కోసం అమెరికా ప్రస్తుతం యుద్ధానికే ప్రాధాన్యమిస్తోంది. ఇజ్రాయెల్ దీనికి ఒక సాధనంగా ఉపయోగపడుతోంది.

### సయోధ్యకు సిద్ధమన్నప్పటికీ...

ఇరాన్‌పై నిరుడు జూన్‌లో 12 రోజులపాటు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలసికట్టుగా దాడులు చేశాయి. దానికి ప్రతిగా ఇరాన్ అప్పట్లో ఇజ్రాయెల్‌లోని నాలుగు వందల స్థలాలపై క్షిపణి దాడులు చేసింది. అయినా ఆ యుద్ధంలో తాము గెలిచేశామనీ, ఇరాన్ అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామనీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇది అమెరికాలోని చమురు సంస్థలను కానీ, యూదు వర్గాన్ని కానీ సంతృప్తి పరచలేకపోయింది. పశ్చిమాసియా చమురు నిల్వలను పూర్తిగా తమ అదుపులోకి తెచ్చుకోవడమే ఈ వర్గాల లక్ష్యం. ఇరాన్ మొదటి నుంచీ అణ్వాయుధాలను తయారు చేయబోమని స్థిరంగా చెబుతూనే ఉంది. ఈమేరకు సమగ్ర, సంయుక్త కార్యాచరణ ప్రణాళిక (జెసీపీవోఏ) ఒప్పందంపై సంతకం చేసింది కూడా. అయితే, ట్రంప్ 2018లో దీని నుంచి వైదొలగి గతంలో కన్నా కఠినమైన ఆంక్షలు విధించారు. అమెరికా పనిగట్టుకుని ఇరాన్ కరెన్సీ పతనమయ్యేట్లు చేయడం వల్ల అక్కడ నిరసనలు మిన్నంటాయని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్వయంగా చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను మరింత రెచ్చగొట్టడానికి అమెరికా రహస్యంగా వేల సంఖ్యలో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను ఇరాన్‌కు పంపిందని నేషనల్ ఎండోమెంట్ ఆఫ్ డెమోక్రసీ అధ్యక్షుడు అమెరికా కాంగ్రెస్ ముందు వెల్లడించారు. నిజానికి ఇటీవల ఒమన్‌లో జరిగిన చర్చలు అణు ఇంధన శుద్ధిపై ఇరాన్ ఒక ఒప్పందానికి సిద్ధంగా ఉందని సూచించాయి. సంధి ప్రయత్నాల్లో పురోగతి కనిపించడంతోనే ఇరాన్‌పై అమెరికా దండయాత్రకు దిగిందే తప్ప, చర్చలు స్తంభించిపోవడం వల్ల కాదని అర్థమవుతోంది. ఇరాన్ చమురు వనరులపై ఆర్థిక, రాజకీయ నియంత్రణ సాధించాలని అమెరికా భీష్మించింది. పశ్చిమాసియాలో తన బంటు అయిన ఇజ్రాయెల్ ఆధిపత్యాన్ని ఇరాన్ అంగీకరించకపోవడం అమెరికాకు నచ్చలేదు. అందుకే సంధికి సిద్ధమంటున్నా ఇరాన్‌పై దాడి చేసింది.

### అగ్రరాజ్యానికి అదొక వ్యసనం!

పశ్చిమ ఆసియాలో తానే ప్రబల శక్తిగా నిలవాలని ఇజ్రాయెల్ చూస్తోంది. తాను కోల్పోతున్న ఏకధ్రువ ఆధిపత్యాన్ని ఎలాగైనాసరే నిలబెట్టుకోవాలని అమెరికా లక్షిస్తోంది. ఆ లక్ష్యసాధనకే చమురు నిల్వలపైన, చమురు ఉత్పత్తి దేశాల సంఘం ఒపెక్ ప్లస్ మీద నియంత్రణ సాధించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దానికి ఇరాన్ పెద్ద అడ్డంకిగా మారింది. ఇరాన్‌లో 1953లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మహమ్మద్ మొసాదెఘ్ చమురు సంస్థలను జాతీయం చేశారు. అప్పుడు అమెరికా ఆయనను అధికారం నుంచి కూలదోసింది. తాను చెప్పినట్లు వినే రాజు రెజా పహ్లావీని సింహాసనంపై కూర్చోపెట్టింది. ఆ నిరంకుశ రాజరిక పాలనకు వ్యతిరేకంగా 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. ఇలా ఇరాన్ నిరంతరం అమెరికా సామ్రాజ్యవాదాన్నీ, ఇజ్రాయెల్ జియోనిస్టు ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూనే ఉంది. కానీ, పశ్చిమాసియాలోని సున్నీ రాజ్యాలతో షియా దేశమైన ఇరాన్‌కు వైరుధ్యం ఉండటంతో ఒంటరిపోరు సాగించాల్సి వస్తోంది. చమురు సంపన్న గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్‌లు సున్నీ శాఖకు చెందినవి. వాటిలో అనేకం ఇజ్రాయెల్‌తో సయోధ్యకు ఉద్దేశించిన అబ్రహామ్ ఒప్పందాలపై అమెరికా ప్రోద్బలం వల్ల సంతకాలు చేశాయి కూడా. రష్యా, చైనాలు ఇరాన్‌కు రక్షణ, క్షిపణి సాంకేతికతలను అందిస్తున్నాయి. కానీ, ఏళ్ల తరబడిగా అమెరికా ఆర్థిక ఆంక్షలకు గురవుతున్న ఇరాన్ అగ్రరాజ్యాన్ని ఎదిరించగల స్థితిలో లేదు. ఆర్థికంగా, సైనికంగా స్వతంత్ర పంథాను అనుసరిస్తూ తమకు లొంగని దేశాలను (ఇరాక్, సిరియా, లిబియా, లెబనాన్) నాశనం చేయడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ఉమ్మడి వ్యూహం. అమెరికా యుద్ధానికీ, పెత్తనం చలాయింపునకూ అలవాటు పడింది. ఆధిపత్యం దానికి వ్యసనమైపోయింది. అధునాతన ఆయుధాలు, కృత్రిమ మేధ (ఏఐ) అమెరికా ఆధిపత్య కాంక్షకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రపంచం నిరసిస్తున్నా.. అంతమాత్రానికే శాంతి, అంతర్జాతీయ చట్టాల పట్ల నిబద్ధత తిరిగి వస్తాయని ఆశించలేం. అమెరికా సామ్రాజ్యవాదం ధోరణిలో మార్పు వచ్చే వరకు ఈ యుద్ధం, ప్రతిఘటనల చక్రం కొనసాగుతూనే ఉంటుంది.

# హోలీ.. బంజారాల పండుగ



బంజారా ప్రజలు ప్రకృతి ప్రేమికులు, ప్రకృతినే దేవదేవతలుగా ఆరాధించే ప్రకృతి ప్రియులు.. హోలి రంగుల పండుగే అయినా ఇప్పటికీ చాలా వరకు నంగరి (తాండ) ల్లో రసాయన భరిత రంగులను వ్యతిరేకిస్తారు. కారణం కేసులా రో ఫూల్ (మోదుగ పువ్వు). కేసులా బంజారా ప్రజల హోలీ సంబరాల్లో, దైవారాధనల్లో ప్రథమమైనది. ఔషధాలు మెండుగా ఉన్న ఈ పూలను నానబెట్టి, ఉడకబెట్టి రంగును సేకరించి బంజారా ప్రజలు హోలీ సంబరాలు జరుపుకుంటారు.. తద్వారా రసాయనాలకు దూరంగా, ఔషధాలకు దగ్గరగా ప్రకృతికి హాని కలుగకుండా జాగ్రత్త పడవచ్చు అని భావిస్తారు.

### చెవులకింపైన పాటలు..

హోలీ అనగానే బంజారా ప్రజలకు గుర్తుకొచ్చేవి మోదుగ పూలు (కేసులా), హోళి పాటలు.. హోలీకి వారం పదిహేను రోజుల ముందు నుంచే బంజారా నంగరి (తాండ)లలో పాటలు, నృత్యాల సందడి మొదలవుతుంది. రోజంతా పనిచేసి అలసిపోయినా కూడా నంగరి వాసులంతా కలిసి మేరమా యాడి, సేవాభాయా, బాలాజీ బాపూ, రాములవారు, సీతమ్మ తల్లి, హనుమాన్ గాజీ వాలళో, హాథీరామ్ బావాజీ లకు సంబంధించిన పాటలను లయబద్ధంగా పాడుతారు. అలసట అంతా తీరే దాకా నృత్యం చేసుకుంటూ మధురమైన రీతిలో శ్రవణానందంగా పాడుతారు. ఎంతటి ఘాఢ నిద్రలో ఉన్నా ఆ పాటలు వినసొంపుగా చెవుల్లో తేనె పోసినట్టుగా అనిపించేవి.

### కామాన్ని తీర్చుకోవడంపై పాటలు..

హోళికి రెండు మూడు రోజుల ముందు కామ, రతి సంబంధిత పాటలను కూడా పాడుతారు.. ఈ పాటలు పాడినా, విన్నా మనస్సును మధించే మన్మథుడ్ని అదుపులో ఉంచుకొని కామాన్ని ధర్మం కోసమే తీర్చుకోవాలని ఈ పాటల ద్వారా హితవు పలుకుతారు. ఇందులో భాగంగా నంగరి పెద్దలు అంతా కలిసి పురుషుల తరపున ఒకరిని గేర్య అనే ఒక పాత్ర ధారుడిగా, మహిళల తరుపున ఒకరిని గేరణి అనే ఒక పాత్ర ధారిగా ఎన్నుకుంటారు. కొత్తగా పెళ్లయిన వధూవరులు ఒకరినొకరు అర్థం చేసుకొని వారి దాంపత్య జీవితంలో ఎటువంటి తగాదాలు చోటుచేసుకోకుండా ఉండటానికి శారీరకంగా, మానసికంగా ఒకరినొకరు అర్థం చేసుకోవాలని భావించి గేరణి పేరు మీదుగా మహిళలు గేర్య పేరుమీదుగా పురుషులు వారి వారి సమూహంతో ఏకమయి వృతాకారంలో తిరుగుతూ కాళ్ళకు గజ్జలు, భుజానికి వీరేణా పాటో, చేతిలో గొడుగు పట్టుకుని పాటలు పాడుతూ నవ దంపతులు పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని ఆశీర్వదిస్తారు.

### ధూండ్ కార్యక్రమం..

అన్నీ సుగుణాలు కలబోసుకున్న కుమారుడు ధర్మ పాల రక్షకుడుగా ఎదగాలని మగ పిల్లలకు ఉన్న చీడ పీడలు తొలగి సద్బుద్ధితో సమర్థుడయి జీవించాలని ధూండ్ అనే కార్యక్రమంలో పాట పాడుతారు. పహిలో బేటా వేన్ నాయకి కర్నో అనే పాటకు అర్థం అప్పట్లో రాజుల కాలంలో యుద్ధాలు ఉండేవి కనుక యుద్ధంలో మగ వాళ్ళు పాల్గొనే వారు కావున దేశ రక్షణకై ధైర్య సాహసాలు పెంపొందించుకునేలా గొప్ప నాయకుడిగా, నిర్ణయాధికారిగా, అభివృద్ధి పరుడిగా, యుద్ధవీరుడిగా, న్యాయాధికారిగా, దయార్ధ హృదయుడిగా, దేశరక్షకుడిగా ఎదగాలని ఆశీర్వదిస్తారు.

### కాముని దహనం..

హోళి కార్యక్రమంలో మరో ముఖ్య ఘట్టం కాముని దహనం. నంగరి వాసులంతా ఏకమై చెడు ఆలోచనలు దహించబడుతాయని విశ్వసించి కామ దహన కార్యక్రమంలో పాల్గొని భస్మాన్ని బొట్టుగా స్వీకరించి, విందు, వినోదాలతో వేడుక చేసుకుంటారు. హోలీ కార్యక్రమంలో భాగంగా బంజారా ప్రజలంతా ఏకమై వారి మధ్య ఉన్న కోపతాపాలను దూరం చేసుకునే వేడుకగా భావించి రంగులు చల్లుకుంటూ ప్రేమానురాగాలను పంచుకుంటారు.. చిన్న పెద్ద అనే తరతమ్యం లేకుండా స్నేహితులు, బంధువులు ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారు.

# కాంగ్రెస్ అవినీతి చరిత్రకు నూరేళ్లు!

పదేండ్లపాటు అధికారం లేనితనంతో ఆవురావురంటున్న కాంగ్రెస్ వారు ఇప్పుడు అవినీతితో విజృంభిస్తున్నారు. గెలిచిన కొత్తలోనే మొదలైన అవినీతి వీరవిహారం రోజులు గడిచేకొద్దీ అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నది. వారి విచ్చలవిడి తనానికి మరొకటి తోడవుతున్నది. తిరిగి గెలువగలమో లేదోనన్న భయం. కనుక దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి.. అనే సైకాలజీ పై నుంచి కింది వరకు అందరికీ ఆవహించిపోయింది. ఢిల్లీకి కూడానా? కాదనటం కష్టమవుతున్నది. కాంగ్రెస్ అవినీతి చరిత్ర కొత్తది కాదు. ఇప్పుడు తెలంగాణతో మొదలయినది అంతకన్నా కాదు. ఇక్కడ మనం ప్రస్తుతం చూస్తున్నది ఆ పార్టీ సుదీర్ఘ చరిత్రకు కొనసాగింపు మాత్రమే. కాలం చాలా గడిచిపోయింది, చరిత్రలు చదివే అలవాటు కొత్త తరాలకు లేకుండా పోయింది గానీ, ఇందుకు సంబంధించిన మూడు ఉదంతాలను చెప్తే ఎవరైనా, (బహుశా కాంగ్రెస్ వారు కూడా) నిర్ఘాంతపోక తప్పదు. ఒకసారి 1920లలోకి వెళదాం. అది ఎప్పటిమాట! ఆ పార్టీ నాయకుల అవినీతి, అక్రమాలను గమనించిన రాజగోపాలాచారి, జైళ్లలో ఉండవలసిన వారు బయటా, బయట ఉండవలసిన వారు జైళ్లలో ఉన్నారని అన్నారు. ఇది నమ్మశక్యం కాని మాట. అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం రావడం సంగతి అట్లుంచి ఇంకా స్వాతంత్ర్యోద్యమమైనా పూర్తి బలం పుంజుకోలేదు. మరి అవినీతి, అక్రమాలకు పాల్పడింది ఎవరు? దేశంలో ఆ సరికి ధనికవర్గం, విద్యాధిక వర్గం, కులీన వర్గం ఒకటి తగినంత ఉన్నది. వారిలో కొందరు బ్రిటిష్ వలస పాలకుల ప్రాపకంతో లాభపడుతుండగా, కొందరు ముందుచూపుతో కాంగ్రెస్‌లో చేరారు. అయినప్పటికీ వారిలో స్వప్రయోజనాలను వదలుకోలేని కొందరు తమ అక్రమ మార్గాలను వదలుకోలేదు. మరొకవైపు ఎందరో స్వాతంత్ర్య సాధన కోసం ఆందోళనలు సాగిస్తూ జైళ్ల పాలవుతున్నారు. గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి 1915లో తిరిగి వచ్చి ఉద్యమానికి నాయకత్వం వహించి అప్పటికి కొన్ని సంవత్సరాలు గడిచింది. అటువంటి పరిణామాల మధ్య కూడా కొందరి అనైతికతను గమనించి బాధపడినందువల్లనే రాజాజీ అంతటివారు తీవ్రంగా మాట్లాడారు.



కానీ కాంగ్రెస్‌వాదుల్లో కొందరి తీరు మరొక పదేండ్లు గడిచినా మారకపోవడమే గాక మరింత పెరిగింది. ఇప్పుడు గుర్తుచేసుకునే రెండవ ఉదంతాన్ని చూసి మరింత ఆశ్చర్యం కలుగుతుంది. స్వాతంత్ర్యోద్యమ ఒత్తిడితో బ్రిటిష్ ప్రభుత్వం 1935లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ప్రకటించింది. దాని ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాలకు స్వయంప్రతిపత్తి, పరిమితమైన స్వయంపాలన అన్నవి ముఖ్యమైనవి. అనగా, ప్రాంతాల్లో అధికారానికి వచ్చే పార్టీలు, నాయకులు, వర్గాలు ఏదో ఒక మేరకు తమ అధికారాన్ని చలాయించే అవకాశమన్నమాట. అది మామూలు అవకాశం కాదు. పైగా మొదటిసారి వస్తున్నది. అందువల్ల, ఆ చట్టం ప్రకారం మొదటి ఎన్నికలు 1937లో జరిగినప్పుడు, వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలిచి తీరాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించుకుంది. ఉద్యమపార్టీ అయినందున యథాతథంగా కాంగ్రెస్ విజయంపై ఎవరికీ సందేహాలు అక్కరలేదు. కానీ, సాధారణ విజయం గాక, ఘనవిజయం సాధించాలన్నది అప్పుడు కాంగ్రెస్ కోశాధికారిగా ఉండిన వల్లభ్‌భాయ్‌పటేల్ పట్టుదల. అందుకోసం ఆయన ఒక సాధనంగా ధన బలాన్ని ఉపయోగించే ప్రణాళికను రచించారు. ధనవంతుల నుంచి ధన సేకరణ ఆరంభించారు. ధన సేకరణ, ఎన్నికల్లో వినియోగం నీతివంతమైనవి కావని భావించిన గాంధీజీ, ఆ పద్ధతిని స్పష్టంగా వ్యతిరేకించారు. ప్రజాభిప్రాయంపై మాత్రమే ఆధారపడాలని చెప్పారు. కానీ పటేల్ లెక్కచేయలేదు.ఆ విధంగా, భారతదేశ చరిత్రలో ఎన్నికల్లో గెలిచేందుకు ధనవంతుల నుంచి ధన సేకరణ, ఎన్నికల్లో వినియోగం అనే అవినీతి మార్గానికి స్వాతంత్ర్యం కన్నా ముందే శ్రీకారం జరిగింది. ఇప్పుడు మూడవది చూద్దాము. 1937 తర్వాత పదేండ్లకు 1947లో దేశం స్వతంత్రమైంది. తర్వాత ఐదేండ్లకు 1951-52లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలకు ముందు గల మధ్యంతర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండినప్పుడు అవినీతి పెచ్చు పెరిగిపోయింది. అప్పుడు ఉపరాష్ట్రపతిగా ఉండిన సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూకు ఒక హెచ్చరిక చేశారు. అవినీతిని అరికట్టనట్టయితే, ప్రజల్లో అప్పటికే మొదలైన వ్యతిరేకత వల్ల కొంత వెనుక ముందులుగానైనా కాంగ్రెస్‌కు సమస్యలు తప్పవని. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత 1957లో రెండవ ఎన్నికలు వచ్చే సరికే కాంగ్రెస్ పలు రాష్ట్రాల్లో మెజారిటీని, కేరళలో అధికారాన్ని కోల్పోయింది. అందుకు గల ముఖ్య కారణాల్లో అవినీతి ఒకటి. ఇంకా తర్వాతి అవినీతి చరిత్రలోకి, వ్యతిరేక ఉద్యమాల్లోకి ఇక్కడ వెళ్లనక్కరలేదు గానీ, ఒకటి గుర్తుచేసుకోవాలి. స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని గాంధీజీ అభిప్రాయపడటానికి అవినీతి కూడా ఒక కారణమేమో తెలియదు గానీ, అయి ఉంటే ఆశ్చర్యపడనక్కరలేదు. తను అటువంటి నైతికతలకు ప్రాధాన్యత ఇచ్చేవారు గనుక. యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ ప్రకటించిన ఏడు సామాజిక పాపాలులో కష్టం లేని సంపాదన మొట్టమొదటిది కాగా, సూత్రబద్ధత లేని రాజకీయం ఏడవది కావటం గమనించదగ్గది. ఆయన ఈ ఏడు పాపాలను ప్రకటించింది ఎప్పుడో తెలుసా? 1925లో ! అనగా ఇంచుమించు మనం పైన చెప్పుకొన్నట్టుగా రాజాజీ వ్యాఖ్యలు చేసిన సమయంలోనన్నమాట. ఇటీవలికి వస్తే ఆ పార్టీ కేంద్రంలో 2014లో అధికారం కోల్పోవటానికి ఒక ముఖ్య కారణం అవినీతి కుంభకోణాలు. కాంగ్రెస్ అవినీతి రికార్డ్ గురించి ఇంతకన్నా చెప్పుకోవలసిన అవసరం లేదు. వారి అవినీతి కథలు ఆరంభ దశలోనే ఆ విధంగా ఉండగా, ఆ తర్వాతి దశలు భారతదేశపు వర్తమాన తరాలు చూస్తున్నవే అయినందున ఆ వివరణలు అంతకన్నా అవసరంలేదు. ఇదే సంప్రదాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ సాగింది. వారిని పంది కొక్కులు అని ఎన్టీఆర్ అభివర్ణించారు.

# మీ కష్టార్జితం భద్రంగా ఉండాలంటే.. ఇవి తప్పక తెలుసుకోండి!



దేశంలో డిజిటల్ లావాదేవీలు పెరిగే కొద్దీ ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు కూడా పెరుగుతున్నాయి. బ్యాంకింగ్, యూపీఐ, క్రెడిట్ కార్డు మోసాల బారిన పడకుండా ఉండాలంటే వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. ఞూ, పిన్ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. ఫిషింగ్ లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. దేశంలో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న కొద్దీ ఫైనాన్షియల్ ఫ్రాడ్‌లు కూడా వేగంగా పెరుగుతున్నాయి. బ్యాంకింగ్, ఖూ×, క్రెడిట్ కార్డు మోసాల ద్వారా సాధారణ ప్రజల డబ్బు దోచుకునే ఘటనలు ఇటీవల ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిపుణుల ప్రకారం.. వ్యక్తిగత సమాచారం రహస్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఞూ, జఎఎ, పిన్, నెట్‌బ్యాంకింగ్ పాస్‌వర్డ్ వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. బ్యాంకులు లేదా అధికార సంస్థలు ఎప్పుడూ ఫోన్‌లో ఈ వివరాలు అడగవని గుర్తుంచుకోవాలి. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే వెంటనే నిర్లక్ష్యం చేయడం ఉత్తమం ఫిషింగ్ లింకులు పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. బహుమతులు, క్యాష్‌బ్యాక్‌లు లేదా ఖ్జ అప్‌డేట్ పేరుతో వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని నిపుణులు సూచిస్తున్నారు. అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారానే సేవలు వినియోగించాలి. అదనంగా మొబైల్‌లో యాంటీవైరస్, అధికారిక యాప్‌లనే ఉపయోగించడం సురక్షిత పద్ధతి. ఖూ× ఉపయోగించే వారు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలి. డబ్బు స్వీకరించేందుకు కలెక్ట్ రిక్వెస్ట్ కు పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదని గుర్తుంచుకోవాలి. పిన్ ఎంటర్ చేస్తే డబ్బు డెబిట్ అవుతుంది. అలాగే స్క్రీన్ షేర్ యాప్‌లు డౌన్‌లోడ్ చేయమని ఎవరైనా చెప్పితే వెంటనే తిరస్కరించాలి. ఏదైనా మోసం జరిగినట్లు అనుమానం వచ్చిన వెంటనే బ్యాంకును సమాచారం ఇవ్వాలి. అలాగే 1930 హెల్ప్‌లైన్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ఆర్థిక నష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున డిజిటల్ లావాదేవీల్లో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండటం అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు.

# BSNL యూజర్లకు హోలీ ఆఫర్.. 164 రోజుల వ్యాలిడిటీతో అదిరే ప్లాన్!

దీూచీూ తన ప్రీపెయిడ్ యూజర్ల కోసం ప్రత్యేక హోలీ ఆఫర్ 2026ను ప్రకటించింది. మార్చి 1-31 మధ్య రూ.997 ప్లాన్‌తో రీఛార్జ్ చేస్తే 14 అదనపు రోజుల వాలిడిటీ (మొత్తం 164 రోజులు) లభిస్తుంది. ఈ ప్లాన్ 2+దీ రోజువారీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్ అందిస్తుంది. దీూచీూ తన ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం ప్రత్యేక హోలీ ఆఫర్ 2026 ను ప్రారంభించింది. దీర్ఘకాలిక ప్లాన్‌లను ఇష్టపడే వారికి ఇది సూపర్ డీల్. మార్చి 1, మార్చి 31, 2026 మధ్య వారి రూ.997 ప్రీపెయిడ్ ప్లాన్‌తో రీఛార్జ్ చేస్తే, మీకు 14 అదనపు రోజుల చెల్లుబాటు లభిస్తుంది -- అదనపు ఛార్జీలు లేవు. ఆఫర్ విండో సమయంలో రీఛార్జ్ చేయండి, బోనస్ రోజులు మీ ఖాతాలో స్వయంచాలకంగా కనిపిస్తాయి. మార్చి తర్వాత, ప్లాన్ దాని సాధారణ చెల్లుబాటుకు తిరిగి వెళుతుంది.

**రూ.997 ప్లాన్**

సాధారణంగా రూ.997 ప్లాన్ మీకు 150 రోజుల చెల్లుబాటును ఇస్తుంది. హోలీ ఆఫర్‌తో మీరు మొత్తం 164 రోజులు పొందుతారు. కాబట్టి మరో రెండు వారాలు ఉచితంగా. మీరు ఎలాంటి కూపన్లు లేదా కోడ్‌లను ఉపయోగించాల్సిన అవసరం లేదు లేదా చాలాసార్లు పూర్తి చేయాల్సిన అవసరం లేదు. ఎప్పటిలాగే రీఛార్జ్ చేయండి, అంతే. ఈ ప్లాన్‌లో ప్రతిరోజూ 2+B హై-స్పీడ్ డేటా ఉంటుంది. మీ రోజువారీ పరిమితిని చేరుకుంటే, మీ వేగం తగ్గుతుంది, కానీ అదనపు ఛార్జీల గురించి చింతించకుండా మీరు బ్రౌజింగ్‌ను కొనసాగించవచ్చు. అంతేకాకుండా, భారతదేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాల్‌లు ఈ డీల్‌లో భాగం. మీరు ఒకే రీఛార్జ్‌లో దీర్ఘకాలిక డేటా, కాలింగ్ రెండింటినీ ఇష్టపడితే, ఈ ప్లాన్ మరింత బెస్ట్‌గా చెప్పొచ్చు. యూజర్లు మల్టీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా రూ.997 ప్రీపెయిడ్ ప్లాన్‌ను రీఛార్జ్ చేసుకోవచ్చు.

# ఒక్కసారే ప్రీమియం.. లైఫ్ లాంగ్ కవరేజ్! అదిరిపోయే స్కీమ్ తెచ్చిన LIC




ఎల్ఐసి కొత్తగా ప్రవేశపెట్టిన జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం పాలసీ జీవితకాల రక్షణతో పాటు హామీ రాబడిని అందిస్తుంది. ఒకేసారి ప్రీమియం చెల్లించి, మార్కెట్ రిస్క్ లేకుండా స్థిరమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఇది పదవీ విరమణ తర్వాత భద్రత కోరుకునే వారికి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలకు అత్యంత అనుకూలం. దేశంలోని అతిపెద్ద బీమా సంస్థ ూ×జ మరో కొత్త పాలసీని తీసుకొచ్చింది. జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం పేరుతో ప్రత్యేక బీమా పథకాన్ని జనవరి 12న ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఒకేసారి ప్రీమియం చెల్లించి జీవితాంతం రక్షణతో పాటు హామీ రాబడి పొందాలనుకునే వారికి ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకంలో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే పాలసీదారుడు ఒక్కసారి మాత్రమే ప్రీమియం చెల్లించాలి. నెలనెలా లేదా సంవత్సరానికి వాయిదాలు చెల్లించే అవసరం ఉండదు. రెగ్యులర్ ప్రీమియంలు చెల్లించడం కష్టంగా భావించే వారు, ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత స్థిరమైన భద్రత కోరుకునే వారికి ఇది అనుకూల ఎంపికగా భావిస్తున్నారు. పాలసీ అమల్లో ఉన్నంత కాలం బీమా కవరేజ్ కొనసాగుతుంది. పాలసీదారునికి ఏదైనా అనుకోని సంఘటన జరిగితే కుటుంబానికి నిర్ణయించిన బీమా మొత్తం అందుతుంది. ఈ పథకం నాన్-లింక్డ్ ప్లాన్ కావడంతో స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. అందువల్ల రాబడి స్థిరంగా ఉండే అవకాశముందని బీమా నిపుణులు చెబుతున్నారు. పొదుపు, రక్షణ రెండింటినీ సమతుల్యం చేసే ఈ స్కీమ్ తక్కువ రిస్క్‌తో గ్యారంటీడ్ రిటర్న్ కోరుకునే వారికి ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు వేసుకునే కుటుంబాలకు ఇది ఒక సురక్షిత మార్గంగా భావిస్తున్నారు. అలాగే గడువు ముగిసిన పాలసీలను పునరుద్ధరించేందుకు LIC ప్రత్యేక ప్రచారాన్ని కూడా కొనసాగిస్తోంది. మార్చి 2 వరకు కొనసాగే ఈ డ్రైవ్‌లో లింక్ చేయని పాలసీల పునరుద్ధరణపై ఆలస్య రుసుముల్లో 30 శాతం వరకు (గరిష్టంగా రూ.5,000) రాయితీ ఇవ్వబడుతోంది. సూక్ష్మ బీమా పథకాల విషయంలో ఆలస్య రుసుములను పూర్తిగా మాఫీ చేస్తున్నారు. ఒకేసారి పెట్టుబడితో జీవితకాల భద్రత కోరుకునే వారికి ఇది అనుకూల సమయంగా నిపుణులు పేర్కొంటున్నారు.

# భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారు ఏదో తెలుసా.. బెస్ట్ సెల్లింగ్ కార్ల జాబితా విడుదల



టాటా మోటార్స్ గత సంవత్సరంతో పోలిస్తే 27.65% ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేసింది. ఈ వృద్ధికి నెక్సాన్, పంచ్ అమ్మకాలు బలంగా ఉన్నాయి. టాటా టాప్ 10 జాబితాలో అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం.. ఫిబ్రవరి 2026కి టాప్ 10 కార్ల జాబితా భారతదేశంలో ూఖఎలు, కాంపాక్ట్ సెడాన్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయని చూపిస్తుంది. ఈ 10 మోడళ్ల అమ్మకాలు మొత్తం 170,127 యూనిట్లు, ఫిబ్రవరి 2025లో అమ్ముడైన 156,425 యూనిట్లతో పోలిస్తే ఇది 8.76% వార్షిక పెరుగుదల (*శీ). అయితే నెలవారీ ప్రాతిపదికన (వీశీవీ) అమ్మకాలు 5.9% తగ్గాయి. జనవరి 2026లో 180,798 యూనిట్లు అమ్ముడయ్యాయి. టాటా నెక్సాన్ ఫిబ్రవరి 2026లో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. 19,430 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరం అమ్ముడైన 15,349 యూనిట్ల నుండి 26.59% పెరిగింది. కానీ జనవరితో పోలిస్తే అమ్మకాలు 16.84% తగ్గాయి మారుతి డిజైర్ 19,326 యూనిట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరానికి 31.52% పెరుగుదలను నమోదు చేసింది. అయితే జనవరి 2026 తో పోలిస్తే అమ్మకాలు 1.54% స్వల్పంగా తగ్గాయి. ఇటీవల అప్‌డేట్ చేసిన టాటా పంచ్ (జుఎ తో సహా) 18,748 యూనిట్లను అమ్ముడైంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 28.77% పెరిగింది. కానీ జనవరితో పోలిస్తే 2.64% తగ్గింది. హ్యుందాయ్ క్రెటా (జుఎ తో సహా) 17,938 యూనిట్లతో నాల్గవ స్థానంలో నిలిచింది. ఇది 9.93%" పెరుగుదలను నమోదు చేసింది. నెలవారీ ప్రాతిపదికన ఇది దాదాపు స్థిరంగా ఉంది. 0.09% స్వల్ప పెరుగుదలను నమోదు చేసింది. మారుతి బ్రెజ్జా 17,863 యూనిట్లతో 5వ స్థానంలో ఉంది. ఇది 16.05%", 2.16% వీశీవీ వృద్ధిని నమోదు చేసింది. మారుతి త్వరలో కొత్త ఫేస్‌లిఫ్టెడ్ బ్రెజ్జాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అలాగే కొత్త డిజైన్ చిత్రాలు ఇప్పటికే బయటకు వచ్చాయి. మారుతి ఎర్టిగా 17,807 యూనిట్లతో ఆరవ స్థానంలో నిలిచింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 19.77% ఎక్కువ. కానీ జనవరితో పోలిస్తే 0.48% స్వల్ప తగ్గుదల. మారుతి వ్యాగన్ ఆర్ 14,885 యూనిట్లతో ఏడవ స్థానానికి పడిపోయింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 25.12% తగ్గుదల. నెలవారీ ప్రాతిపదికన 1.54% స్వల్ప తగ్గుదల ఉంది. మారుతి స్విఫ్ట్ 14,833 యూనిట్లను విక్రయించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 8.83%, గత నెలతో పోలిస్తే 16.70% తగ్గింది. మహీంద్రా స్కార్పియో/స్కార్పియో చీ 14,665 యూనిట్లతో తొమ్మిదవ స్థానంలో ఉంది. ఇది సంవత్సరంతో పోలిస్తే 7.69% పెరిగింది. కానీ జనవరితో పోలిస్తే 5.64% తగ్గింది. మారుతి బాలెనో 14,632 యూనిట్లతో పదవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరానికి 5.48%, నెలకు 12.81% తగ్గుదలను నమోదు చేసింది.

**మారుతి నంబర్ వన్ స్థానంలో నిలిచింది:**

ఫిబ్రవరి 2026లో టాప్ 10 కార్ల తయారీదారులను పరిశీలిస్తే, అన్ని కంపెనీలలో వృద్ధి ఒకేలా లేదు. మారుతి సుజుకి ఆరు మోడళ్లలో మొత్తం 99,346 యూనిట్లను విక్రయించి మొత్తం అమ్మకాల పరంగా ముందుంది. అయితే వార్షిక వృద్ధి కేవలం 2.86% మాత్రమే. ఎందుకంటే డిజైర్, బ్రెజ్జా, ఎర్టిగాలలో వృద్ధి వ్యాగన్ ఆర్, స్విఫ్ట్, బాలెనోల క్షీణత ద్వారా భర్తీ చేసింది.

**టాటా అద్భుతాలు చేసింది:**

టాటా మోటార్స్ గత సంవత్సరంతో పోలిస్తే 27.65% ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేసింది. ఈ వృద్ధికి నెక్సాన్, పంచ్ అమ్మకాలు బలంగా ఉన్నాయి. టాటా టాప్ 10 జాబితాలో అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం కంటే 8,270 యూనిట్లు ఎక్కువగా అమ్ముడైంది. ఇది కంపెనీ ూఖఎ, జుఎ వ్యూహం బలాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తుంది. అదే సమయంలో హ్యుందాయ్, మహీంద్రా వరుసగా 9.93%, 7.69% సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేశాయి.

# మీ జీతం ఎంత తక్కువైనా పర్లేదు.. ఈ రూల్ పాటిస్తే మీరే ధనవంతులు!



50-30-20 రూల్ అనేది వ్యక్తిగత ఖర్చులను నియంత్రించి పొదుపును పెంచుకోవడానికి ఒక ప్రభావవంతమైన బడ్జెటింగ్ విధానం. నికర ఆదాయంలో 50 శాతం అవసరాలకు, 30 శాతం కోరికలకు, మిగిలిన 20 శాతం పొదుపు, పెట్టుబడులకు కేటాయించడం ద్వారా ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుంది. వ్యక్తిగత ఖర్చులను నియంత్రించి పొదుపును పెంచుకోవాలనుకునే వారికి 50-30-20 రూల్ ఒక సులభమైన, సమర్థవంతమైన బడ్జెటింగ్ విధానంగా మారుతోంది. ఆర్థిక నిపుణుల ప్రకారం.. ఈ నియమాన్ని సరైన విధంగా అమలు చేస్తే నెలవారీ జీతాన్ని సమతుల్యంగా వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భద్రత ఏర్పడుతుంది. ఈ విధానం ప్రకారం వ్యక్తి తన నికర ఆదాయాన్ని మూడు భాగాలుగా విభజించాలి. మొత్తం ఆదాయంలో 50 శాతం అవసరమైన ఖర్చులకు కేటాయించాలి. వీటిలో ఇల్లు అద్దె, కిరాణా సరుకులు, విద్యుత్ బిల్లులు, రవాణా వంటి తప్పనిసరి ఖర్చులు వస్తాయి. ఖర్చులు ఈ పరిమితిని దాటకుండా చూసుకోవడం ఈ నియమంలోని మొదటి మెట్టు. తదుపరి 30 శాతం వ్యక్తిగత కోరికలు లేదా జీవనశైలి ఖర్చులకు కేటాయించాలి. ఇందులో బయట భోజనం, సినిమాలు, షాపింగ్, ట్రావెల్ వంటి అవసరం కాని కానీ మనసుకు ఆనందం ఇచ్చే ఖర్చులు ఉంటాయి. నిపుణులు చెబుతున్నదేమిటంటే ఈ భాగాన్ని నియంత్రణలో ఉంచితే ఆర్థిక ఒత్తిడి తగ్గుతుంది. మిగిలిన 20 శాతం తప్పనిసరిగా పొదుపు, పెట్టుబడులకు మళ్లించాలి. ఇందులో ఎమర్జెన్సీ ఫండ్, రిటైర్మెంట్ సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్లు లేదా ఇతర పెట్టుబడులు ఉండవచ్చు. ముఖ్యంగా ఈ 20 శాతం భాగాన్ని ముందుగా విడిగా ఉంచడం మంచి అలవాటుగా భావిస్తున్నారు. అయితే ఆదాయం తక్కువగా ఉన్నవారు లేదా పెద్ద నగరాల్లో అధిక అద్దె చెల్లించే వారు ఈ శాతాలను కొంతవరకు మార్చుకోవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. అయినప్పటికీ ఖర్చు, పొదుపు మధ్య సమతుల్యతను నేర్పే ప్రాథమిక ఫ్రేమ్‌వర్క్‌గా 50-30-20 రూల్ ఇప్పటికీ అత్యంత ప్రజాదరణ పొందుతోంది. సరైన క్రమశిక్షణతో అమలు చేస్తే దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

# బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉందా? యుద్ధంలో ధ్వంసమైతే ఎన్ని కోట్లు వస్తాయంటే



మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బుర్జ్ ఖలీఫా భద్రత, బీమాపై చర్చలు జరుగుతున్నాయి. ఎమ్మార్ భారీ కవరేజ్ తీసుకున్నప్పటికీ, యుద్ధం, ఉగ్రవాద దాడుల వల్ల కలిగే నష్టాలపై బీమా పాలసీలు సంక్లిష్టంగా ఉంటాయి. పూర్తిస్థాయి యుద్ధ నష్టాలకు అనేక పాలసీలు మినహాయింపులు ఇస్తాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దుబాయ్ ప్రతీకగా నిలిచిన ప్రపంచంలోనే ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా భద్రతపై చర్చలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇటీవల ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరగడంతో ఈ ఐకానిక్ టవర్‌కు ఏదైనా నష్టం జరిగితే బీమా ద్వారా పరిహారం లభిస్తుందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పలు నివేదికల ప్రకారం.. ఈ మెగా ప్రాజెక్టును అభివృద్ధి చేసిన ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ భవనానికి భారీ బీమా కవరేజ్ తీసుకుంది. అయితే నిపుణులు చెబుతున్నదేమిటంటే బుర్జ్ ఖలీఫా వంటి అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుల బీమా సాధారణ భవనాల కంటే చాలా క్లిష్టంగా ఉంటుంది. ఇందులో ఆస్తి నష్టం, నిర్మాణ ప్రమాదాలు, రాజకీయ హింస వంటి విభిన్న కవరేజ్‌లు ఉండే అవకాశం ఉంది. అయితే ప్రతి రకమైన నష్టానికి పూర్తిస్థాయి పరిహారం లభిస్తుందని అనుకోవడం సరైంది కాదని బీమా నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా యుద్ధ పరిస్థితులు, ఉగ్రవాద దాడుల మధ్య బీమా పరంగా కీలక తేడా ఉంటుంది. ఉగ్రవాదం లేదా అల్లర్లకు కొంతవరకు కవరేజ్ ఉండవచ్చు, కానీ పూర్తి స్థాయి యుద్ధం వల్ల కలిగిన నష్టాన్ని అనేక పాలసీలు మినహాయించే అవకాశం ఉంది. ఇక క్లెయిమ్ చెల్లింపు కూడా ఆటోమేటిక్‌గా పూర్తి మొత్తంలో రాదు. వాస్తవంగా జరిగిన నష్టం, పాలసీ పరిమితులు, మినహాయింపులు, దర్యాప్తు ఫలితాలు వంటి అంశాల ఆధారంగా మాత్రమే తుది చెల్లింపు నిర్ణయించబడుతుంది. బుర్జ్ ఖలీఫా మిక్స్‌డ్-యూజ్ భవనం కావడంతో ఇందులోని హోటళ్లు, కార్యాలయాలు, నివాస యూనిట్లు విడివిడిగా బీమా చేయబడే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే, బుర్జ్ ఖలీఫా భారీగా బీమా చేయబడినా, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పూర్తి పరిహారం వస్తుందా లేదా అనేది పూర్తిగా పాలసీ నిబంధనలు మరియు నష్టం స్వభావంపైనే ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే చిన్నపాటి నష్టం జరిగితే రూ.150 కోట్ల వరకు పరిహారం వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

# PF ఖాతాదారులకు గుడ్‌న్యూస్.. వడ్డీ రేట్ల ప్రకటన! ఎంతంటే..?




దేశవ్యాప్తంగా 7.5 కోట్ల మంది ఉద్యోగులకు ఞూఖీూ కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి PF డిపాజిట్లపై వడ్డీ రేటును 8.25 శాతంగా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గత ఏడాదితో పోలిస్తే వడ్డీ రేటులో మార్పు లేకపోవడం స్థిరమైన రాబడిని అందిస్తుంది. దేశవ్యాప్తంగా 75 మిలియన్లకు పైగా ఉద్యోగులకు కీలకమైన నిర్ణయం వెలువడింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025--26 ఆర్థిక సంవత్సరానికి PF డిపాజిట్లపై వడ్డీ రేటును 8.25 శాతంగా యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని సంస్థ అత్యున్నత విధాన సంస్థ జవత్‌తీుశ్రీ దీశ్రీుతీఱ శీట ్‌తీబర్‌వవం ఆమోదించింది. దీంతో గత ఏడాదితో పోలిస్తే ఉద్యోగుల రాబడిలో ఎలాంటి తగ్గింపు ఉండదని స్పష్టమైంది. 2024--25లో కూడా ఇదే 8.25 శాతం రేటు అమల్లో ఉండగా, 2023--24లో ఇది 8.15 శాతం నుంచి 8.25 శాతానికి పెరిగింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం స్థిరమైన, సురక్షిత ఆదాయాన్ని సభ్యులకు అందించాలనే లక్ష్యంతో ఞూఖీూ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ప్రతిపాదన ఇంకా తుది దశలోనే ఉంది. ఇప్పుడు ఇది ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం పంపబడుతుంది. ఆమోదం వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా PF ఖాతాదారుల ఖాతాల్లో కొత్త వడ్డీ అమల్లోకి వస్తుంది. గత దశాబ్దంలోూఖీ వడ్డీ రేట్లు మారుతూ వచ్చాయి. 2021--22లో ఇది 8.10 శాతానికి పడిపోయి నాలుగు దశాబ్దాల కనిష్ఠాన్ని తాకింది. మరోవైపు 2015--16లో ఉద్యోగులు 8.80 శాతం వరకు అధిక రాబడి పొందారు. 2019--20, 2020--21లో రేటు 8.50 శాతంగా ఉంది. వడ్డీ రేటు నిర్ణయం వెనుక పెట్టుబడి పనితీరు కీలకం. ఞూఖీూ సభ్యుల నిధులను ప్రభుత్వ సెక్యూరిటీలు, బాండ్లు, ఈక్విటీలు వంటి వివిధ ఆస్తుల్లో పెట్టుబడి పెడుతుంది. ఆ పెట్టుబడుల నుంచి వచ్చిన మొత్తం ఆదాయాన్ని అంచనా వేసిన తర్వాతే కొత్త రేటును నిర్ణయిస్తారు. వడ్డీ పెంపు లేకపోయినా, ప్రస్తుతం ఉన్న 8.25 శాతం రాబడి చాలా పోటీదారమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా సాధారణ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే ూఖీ ఇంకా ఆకర్షణీయమైన దీర్ఘకాలిక పొదుపు మార్గంగా కొనసాగుతోంది. కాంపౌండింగ్ ప్రభావం వల్ల పదవీ విరమణ ప్రణాళికలోూఖీ కీలక పాత్ర పోషిస్తుందని ఆర్థిక విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# మీరు బంగారం నాణ్యతను కేవలం ఒక యాప్‌తో తెలుసుకోవచ్చు.. ఎలాగంటే..



ఆభరణాలను విక్రయించే కంపెనీ ఆ ఆభరణాలను హాల్‌మార్క్ చేసిన కేంద్రం, అవి ఏ రకమైన ఆభరణాలు, అవి ఏ తేదీన హాల్‌మార్క్ చేశారు? అనే దాని గురించి పూర్తి సమాచారాన్ని అందించగలదు. ఇది నకిలీ బంగారాన్ని కొనుగోలు చేయడం ద్వారా..భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బంగారం డిమాండ్ పెరగడం వల్ల ప్రపంచ పెట్టుబడిదారులు బంగారంలో భారీగా పెట్టుబడులు పెట్టడం వల్ల పసిడి ధరలు రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరల నిరంతర పెరుగుదల బంగారం సామాన్యుడికి భయాలను సృష్టించినప్పటికీ, మార్కెట్లో నకిలీ బంగారం ప్రవాహం పెరుగుతుందనే భయం కూడా ఉంది. ఈ పరిస్థితిలో ఒక యాప్‌ని ఉపయోగించి నకిలీ బంగారాన్ని ఎలా గుర్తించాలో వివరంగా పరిశీలిద్దాం.

**నకిలీ బంగారమా?: మొబైల్ యాప్ ఉపయోగించి సులభంగా గుర్తించండి:**

భారతదేశానికి సంబంధించినంతవరకు బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి. బంగారానికి మాత్రమే కాదు, వెండి ఆభరణాలకు కూడా ఇది తప్పనిసరి. బంగారు ఆభరణాలు స్వచ్ఛమైనవా, అందులో ఎంత శాతం బంగారం ఉందో, దాని నాణ్యత బాగుందో లేదో పరిశీలించిన తర్వాత ఈ BIS గుర్తు అందిస్తుంది. ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు నకిలీ బంగారం కొనుగోలు చేసి ప్రజలు మోసపోకుండా ఉండేలా ప్రభుత్వం ఈ వ్యవస్థను అమలు చేస్తోంది. ఈ పరిస్థితిలో నకిలీ బంగారం కొని మోసపోకుండా స్వచ్ఛమైన బంగారాన్ని కొనడానికి మరొక గొప్ప మార్గం ఉంది. అదే BIS కేర్ అనే యాప్. బంగారం కొనడానికి నగల దుకాణానికి వెళ్లే ముందు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. ఈ యాప్‌లోకి లాగిన్ అయిన తర్వాత మీరు కొనుగోలు చేసే బంగారు ఆభరణాలపై ఉండే ఆరు అంకెల కోడ్ అయిన HUID నంబర్‌ను చూస్తారు. ఇది సంఖ్యలు, అక్షరాలతో కలిపి ఉంటుంది.

**యాప్‌లో బంగారం నాణ్యతను ఎలా తనిఖీ చేయాలి?**

మీరు BIS కేర్ యాప్‌లో వెరిఫై ్ఖ×ణ పై క్లిక్ చేయాలి.

తరువాత మీరు మీ ఆభరణాలపై ఉన్న ్ఖ×ణ నంబర్‌ను నమోదు చేయాలి.

# వార్ ఎఫెక్ట్ హర్ముజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్ నిలిచిపోయిన 700కు పైగా నౌకలు

## ఇరాన్ కీలక నిర్ణయం- హర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేత




పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రమవుతోంది. పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలోనే ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ ఇంధనానికి జీవనాడి అయిన హర్ముజ్ జలసంధి మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా ఆ మార్గం గుండా ఏ నౌకైనా వెళ్లడానికి ప్రయత్నిస్తే తగలబెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్, నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది. దీంతో సుమారు 700 ఆయిల్ ట్యాంకర్లు జలసంధికి ఇరువైపులా నిలిచిపోయాయి. అయితే తాజా చర్యలతో ముడి చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అసలు జలసంధిని ఇంతకు ముందు ఎప్పుడైనా మూసివేశారా దీని వల్ల నిజంగానే ధరలు పెరుగుతాయా అసలు ఈ జలసంధి ద్వారా ఏయే వస్తువులు రవాణా అవుతాయో ఈ స్టోరీ తెలుసుకుందా. ప్రపంచ ఇంధన మార్కెట్‌కు భారీ దెబ్బ హర్ముజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచ ఇంధన మార్కెట్ కు భారీ ఎదురుదెబ్బ. ఎందుకంటే ఈ జలసంధి ప్రపంచ మార్కెట్ కు కీలకమైనది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో దాదాపు 20 శాతం ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతోంది. ఇరుకైన ప్రదేశంలో ఇది సుమారు 33 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. ఈ జలసంధి ద్వారా సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ, గల్ఫ్ ఆఫ్ ఒమన్, అరేబియా సముద్రంకు అనుసంధానమవుతున్నాయి.

హర్ముజ్ ప్రాధాన్యం ఏమిటి

ఈ హర్ముజ్ జలసంధి ప్రపంచానికే కాదు ప్రాంతీయ వాణిజ్యానికి కూడా అత్యంత కీలకం. ఇది ప్రపంచంలో 10వ అతిపెద్ద కంటైనర్ పోర్ట్ అయిన దుబాయ్‌లోని జెబెల్ అలీ ఓడరేవుకు ప్రవేశాన్ని కల్పిస్తుంది. ఈ పోర్ట్ ప్రాంతంలోని 12కు పైగా దేశాలకు పునఃపంపిణీ కేంద్రంగా పని చేస్తోంది. జెబెల్ అలీ పోర్టులో పెద్ద కంటైనర్ నౌకల నుంచి సరుకులను చిన్న నౌకలకు మార్చి, తూర్పు ఆఫ్రికా నుంచి భారత్ వరకు అనేక దేశాలకు పంపిస్తారని ఫ్రాన్స్ లో టీఎల్ఎఫ్ ఫైటర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ యాన్ సోఫీ ఫ్రిబోర్గ్ తెలిపారు.

హర్ముజ్ జలసంధి ఎప్పుడైనా మూసివేశారా

ఫ్రెంచ్ హై ఇన్‌స్టిట్యూట్ ఫర్ మారిటైమ్ ఎకానమీ డైరెక్టర్ పాల్ టూరెట్ ప్రకారం, హర్ముజ్ జలసంధిని ఇప్పటివరకు ఎప్పుడు పూర్తిగా మూసివేయలేదు. 1980 నుంచి 1988 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధ సమయంలో కూడా చమురు ట్యాంకర్లపై దాడులు జరిగాయి. అయినప్పటికీ వాణిజ్య రవాణా కొనసాగిందని ఆయన చెప్పారు. ఈ జలసంధి ద్వారా రవాణా చేసే వస్తువులపై ప్రస్తుతం విధించిన నిషేధం అనేది గతంలో ఎప్పుడూ లేనిదని నిపుణులు తెలిపారు.

ప్రధాన నౌకాశ్రయ సంస్థల అప్రమత్తత శనివారం ఇజ్రాయెల్–అమెరికా కలిసి ఇరాన్ పై దాడులు ప్రారంభించిన తర్వాత ప్రపంచలోని అతిపెద్ద నౌకాశ్రయ సంస్థలు తమ నౌకలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించాయి. ఇటాలియన్–స్విస్ సంస్థ ఎంఎస్ సీ, డెన్మార్క్‌కు చెందిన మెర్స్క్ , ఫ్రాన్స్‌కు చెందిన సీఎంఏ, సీజీఎం, జర్మనీకి చెందిన హపాక్ లాయిడ్, చైనాకు చెందిన కాస్కో సంస్థలు అప్రమత్తం చేశాయి. కువైట్ సమీపంలో, అలాగే దుబాయ్ తీరానికి సమీపంలో అనేక చమురు ట్యాంకర్లు నిలిపివేసినట్లు ప్రపంచ నౌకాశ్రయ కదలికలను పర్యవేక్షించే మెరైన్ ట్రాఫిక్ మ్యాప్‌లో కనిపిస్తున్నాయి. మరోవైపు, జలసంధి అవతల ఉన్న ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టు సమీపంలో ఇరాన్ వాణిజ్య నౌకాదళం కూడా కనిపిస్తోంది.

హర్ముజ్ మార్గం గుండా వెళ్లే ప్రధాన సరుకులు

జర్మనీ, ఈ జలసంధి ద్వారా కార్లు, యంత్రాలు, పారిశ్రామిక ఉత్పత్తులను రవాణా చేస్తుంది. ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తులు, సౌందర్య ఉత్పత్తులు, విలాస వస్తువులు, ఔషధాలను ఫ్రాన్స్ ఎగుమతి చేస్తుంది. ఆహార పదార్థాలు, భారీ పరిమాణంలో మార్బుల్ రాళ్లు, సిరామిక్ ఉత్పత్తులను ఇటలీ ఎగుమతి చేస్తోంది. అలాగే చమురు, ఎరువులు, ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారికి అవసరమైన ముడి పదార్థాలు రవాణా అవుతున్నాయి. ప్రపంచ ప్రాథమిక అల్యూమినియం ఉత్పత్తిలో పశ్చియాసియా సుమారు 9శాతం వాటాను కలిగి ఉంది. వీటిలో దాదాపు అన్నీ ఎగుమతి అవుతాయని టీడీ కమోడిటీస్ తెలిపింది.

# రగులుతున్న పశ్చిమాసియా అమెరికా ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులు కీలక స్థావరాలు ధ్వంసం

### సౌదీ, బహ్రాయిన్, జోర్డాన్‌లలోని తమ పౌరులకు అమెరికా అడ్వైజరీ- స్వదేశానికి వచ్చేయాలని పిలుపు



ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ కంట్రోల్ సెంటర్లను ధ్వంసం చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇరాన్ సైన్యం, ఐఆర్‌జీసీలకు చెందిన కీలకమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని మంగళవారం ఉదయం దాడులు చేశామని వెల్లడించింది. ఈ దాడుల్లో ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు, మిస్సైళ్లు, డ్రోన్ల లాంచ్ ప్యాడ్లు, వైమానిక స్థావరాలు కూడా ధ్వంసం అయ్యాయని తెలిపింది. ఇరాన్ నుంచి తమకు పొంచి ఉన్న ముప్పును నివారించేందుకు ఈ దాడులను కొనసాగిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఈమేరకు ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేసింది. బీ–1 బాంబర్ విమానాలతో ఇరాన్‌లోని బాలిస్టిక్ మిస్సైల్ తయారీ, నిల్వ యూనిట్లపైనా దాడులు చేశామని పేర్కొంది.

బహ్రాయిన్‌లోని అమెరికా స్థావరాన్ని పేల్చేసిన ఇరాన్

బహ్రాయిన్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ మరోసారి భీకర దాడులు చేసిందంటూ ఖతర్ మీడియా సంస్థ అల్ జజీరా సంచలన కథనాన్ని ప్రచురించింది. దీని ప్రకారం, మంగళవారం తెల్లవారుజామున బహ్రాయిన్ దేశంలోని అమెరికా వైమానిక స్థావరానికి (షేక్ ఈసా బేస్) చెందిన ప్రధానమైన కమాండ్ కంట్రోల్ భవనాన్ని పేల్చేశామని ఇరాన్ ఐఆర్‌జీసీ ప్రకటించింది. 20 డ్రోన్లు, 3 మిస్సైళ్లతో షేక్ ఈసా బేస్‌పై దాడి చేశామని తెలిపింది. సముద్ర జలాల్లో పలు ముడి చమురు ట్యాంకర్లకూ నిప్పు పెట్టామని ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా – ఇజ్రాయెల్ దాడులు కొనసాగినన్ని నాళ్లు, ఇరాన్ బలంగా ప్రతిఘటిస్తూనే ఉంటుందని ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యిద్ ఇరావని తేల్చి చెప్పారు.

ఇజ్రాయెల్ వైమానిక స్థావరంపై హిజ్బుల్లా దాడి

మంగళవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లోని రమత్ డేవిడ్ వైమానిక స్థావరంపై లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటెంట్లు డ్రోన్లతో ఎటాక్స్ చేశారు. పెద్దసంఖ్యలో డ్రోన్లు ఈ వైమానిక స్థావరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లపై పడ్డాయంటూ అల్ జజీరా కథనాన్ని ప్రచురించింది. సోమవారం లెబనాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడులకు ప్రతిగా, హిజ్బుల్లా ఈ ఎటాక్స్ చేసిందని పేర్కొంది. తాజాగా మంగళవారం (మార్చి 3) తెల్లవారుజామున బీరుట్ నగరంలోని హిజ్బుల్లా అనుబంధ టీవీ ఛానల్ అల్ మనార్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడిలో ఆ టీవీ ఛానల్ భవనం తీవ్రంగా దెబ్బతింది. అయినప్పటికీ ఈ ఎటాక్ జరిగిన కొన్ని నిమిషాలకే, ఆ ఛానల్ మళ్లీ ప్రసారాలను మొదలుపెట్టడం గమనార్హం. మార్చి 2న అర్ధరాత్రి లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ ఆకస్మిక దాడులు చేసింది. ఈ దాడిలో హిజ్బుల్లా నిఘా విభాగం అధిపతి హుసేన్ మాక్లెద్ హతమయ్యాడని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఆ వెంటనే లెబనాన్ ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల చేసింది. తమ దేశంలో ఇక హిజ్బుల్లా సైనిక కార్యకలాపాలను నిషేధిస్తామని వెల్లడించింది.

సౌదీ, బహ్రాయిన్, జోర్డాన్‌లలో అమెరికా అడ్వైజరీలు

సైనిక ఘర్షణ తీవ్రరూపు దాలుస్తున్న వేళ సౌదీ అరేబియా, బహ్రాయిన్, జోర్డాన్‌లలో అమెరికా ముఖ్యమైన అడ్వైజరీలను జారీ చేసింది. బహ్రాయిన్, జోర్డాన్‌లలోని అమెరికా సైనిక స్థావరాల్లో ఉన్న నాన్ – ఎమర్జెన్సీ విభాగాల సిబ్బంది, వారి కుటుంబాలు వెంటనే స్వదేశానికి వచ్చేయాలని అమెరికా విదేశాంగ శాఖ ఆదేశించింది. వారి భద్రతకు ముప్పు ఉన్నందునే ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపింది. యావత్ మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఉన్న అమెరికన్లు కూడా స్వదేశానికి తిరిగి వచ్చేయాలని అమెరికా విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. అమెరికా ఎంబసీలపైనా ఇరాన్ దాడులు చేస్తున్నందున, కొంతకాలం పాటు ఎంబసీకి రావొద్దని అమెరికా పౌరులకు సౌదీ అరేబియాలోని అమెరికా ఎంబసీ సూచించింది. అమెరికా పౌరులకు ఇటీవలే తాము ఇచ్చిన అన్ని అపాయింట్‌మెంట్లను రద్దు చేశామని తెలిపింది. మంగళవారం రోజు సౌదీలోని అమెరికా ఎంబసీపై దాడి జరిగిన విషయాన్ని ధ్రువీకరించింది.

# ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన ప్రధాని మోదీ



పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు సోమవారం మరింత తీవ్రరూపు దాల్చాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాల సైనిక చర్య ఉధృతంగా సాగుతోంది. లెబనాన్ నుంచి తమపై దాడికి తెగబడిన హెజ్బొల్లాపైనా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. అటు ఇరాన్, దాని మిత్రదేశాలు, ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాల్లోని చమురు శుద్ధి కేంద్రాలపై దాడికి దిగాయి. ఈ దాడుల తీవ్రత పెరుగుతుండగా యుద్ధం నుంచి బయటపడే స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం వంటి అంశాలు సుదీర్ఘ పోరాటానికి దారితీసేలా కనిపిస్తున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య మరికొన్ని వారాలు కొనసాగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన ప్రధాని మోదీ ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని కువైట్ రాజు షేక్ సబా అల్–ఖలీద్ ముబారక్‌తో మాట్లాడిన మోదీ ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి చర్చించిన మోదీ కువైట్‌లోని అమెరికా స్థావరంపై దాడి చేసిన ఇరాన్ ఇరాన్ దాడుల్లో మొత్తం ఆరుగురు అమెరికా సైనికులు మృతి ఇరాన్ అధ్యక్షుడి భవనంపై దాడి చేసిన ఇజ్రాయెల్ టెహ్రాన్‌లోని ఇరాన్ అధ్యక్షుడి భవనంపై ఇజ్రాయెల్ దాడి ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యాలయంపైనా ఇజ్రాయెల్ దాడి ఇరాన్ మిలిటరీ శిక్షణ కేంద్రంపైనా దాడి చేసిన ఇజ్రాయెల్ 3:38రావీ, 3 మీథీ 2026 దేశంలో విమాన సర్వీసులపై మధ్యప్రాచ్యంలో యుద్ధ ప్రభావం దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు నుంచి 250 విమాన సర్వీసులు రద్దు దిల్లీ నుంచి 80, ముంబయి 107 విమాన సర్వీసులు రద్దు బెంగళూరు 42, చెన్నై నుంచి 30 విమాన సర్వీసులు రద్దు గత మూడ్రోజుల్లో మొత్తం 1,117 విమానసర్వీసులు రద్దు ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో భూకంపం ఇరాన్: రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 4.3గా నమోదు లెబనాన్‌పై ఇజ్రాయెల్ భూతల దాడులు ప్రారంభం దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ గ్రౌండ్ ఆపరేషన్స్ సరిహద్దుల నుంచి వైదొలుగుతున్న లెబనాన్ బలగాలు 1:24 పశ్చిమాసియాలోని యుద్ధంతో ముగ్గురు భారతీయులు మృతి ఇప్పటివరకు ముగ్గురు భారతీయులు చనిపోయారని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడి ముగ్గురు భారతీయ నావికులు చనిపోయినట్లు షిప్పింగ్ డీజీ వెల్లడి హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకున్న 700కు పైగా నౌకలు హోర్ముజ్ జలసంధిని అధికారికంగా మూసివేసిన ఇరాన్ జలసంధిని దాటేందుకు ప్రయత్నిస్తే నౌకలను తగలబెడతామని హెచ్చరిక ఇరాన్ చర్యతో హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకున్న 700కు పైగా నౌకలు హోర్ముజ్ వద్ద చిక్కుకున్న నౌకల్లో వందకు పైగా కంటైనర్ షిప్స్ 12:02 రావీ, 3 మీథీ 2026 పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఆ ప్రాంతాల్లో మార్చి 5న జరగాల్సిన 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పరీక్షల నియంత్రణ అధికారి భరద్వాజ్ తెలిపారు. ఇజ్రాయెల్‌లోని 'రామత్ డేవిడ్' ఎయిర్ బేస్‌పై తాము తెల్లవారుజామున దాడి చేసినట్లు హిజ్బుల్లా ప్రకటించింది. ఈ ఎయిర్ బేస్‌లోని రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూములను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. అంతకుముందు, హిజ్బుల్లాకు అనుబంధంగా ఉన్న 'అల్–మనార్' టీవీ ఛానల్ ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. అయితే, దాడి జరిగిన కొద్ది నిమిషాల్లోనే అల్–మనార్ ప్రసారాలను పునరుద్ధరించింది. ఇదిలా ఉండగా, లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఇజ్రాయెల్ సోమవారం రాత్రి జరిపిన దాడిలో హిజ్బుల్లా నిఘా విభాగం చీఫ్ హుస్సేన్ మక్లెద్ మరణించినట్లు ఐడీఎఫ్ ధృవీకరించింది. యూఏఈలో ఉన్న భారతీయులను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు యూఏఈ నుంచి 4 విమానాలు నడుపుతున్న స్పైస్ జెట్ యూఏఈలోని ఫుజైరా నుంచి దిల్లీ, ముంబయి, కొచ్చికి విమానాలు రేపట్నుంచి ఫుజైరా–దిల్లీ, ఫుజైరా–ముంబయి విమాన సర్వీసులు అవసరాల మేరకు మరిన్ని విమానాలు నడిపేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడి దుబాయ్ నుంచి బెంగళూరు చేరుకున్న కొందరు ప్రయాణికులు ఒమన్ నుంచి ప్రయాణికులతో దిల్లీ చేరుకున్న మరో విమానం సౌదీ అరేబియాలోని ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారం ఆరామ్‌కోపై జరిగిన డ్రోన్ దాడిపై ఇరాన్ మీడియా సంచలన కామెంట్స్ చేసింది. ఈ దాడి వెనుక ఉన్నది ఇరాన్ కాదన్నారు. ఇది ఇజ్రాయెల్ ఆడిన నాటకమని ఇరాన్‌కు చెందిన అధికారిక వార్తా సంస్థ 'తస్నీమ్' పేర్కొంది. ఇజ్రాయెల్ కావాలని సౌదీ చమురు కేంద్రంపై దాడి చేసి, ఆ నెపాన్ని ఇరాన్ మీదకు నెట్టడం ద్వారా గల్ఫ్ దేశాలను ఇరాన్‌కు శత్రువులుగా మార్చాలని చూస్తోందని తస్నీమ్ ఆరోపణలు గుప్పించింది. సౌదీఅరేబియా: రియాద్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ల దాడి రియాద్‌లోని అమెరికా ఎంబసీపై 2 డ్రోన్లు దాడి చేశాయన్న సౌదీ డ్రోన్ల దాడితో మంటలు చెలరేగి, భవనం స్వల్పంగా దెబ్బతిందన్న సౌదీ ఇరాన్‌పై దాడుల వివరాలను వెల్లడించిన అమెరికా శ్వేతసౌధం ప్రతినిధి కరోలిన్ లీవిట్ ఇరాన్‌లో 49 మంది అత్యున్నత స్థాయి నేతలను మట్టుబెట్టాం: కరోలిన్ లీవిట్ "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" ద్వారా ఇరాన్‌లో 49 మంది నేతలను మట్టుబెట్టాం: కరోలిన్ ఒమన్ గల్ఫ్‌లో ఉన్న ఇరాన్‌కు చెందిన 11 యుద్ధ నౌకలను పేల్చేశాం: కరోలిన్ లీవిట్ ఇరాన్ దాడుల్లో ఇప్పటివరకు ఆరుగురు అమెరికా సైనికులు

# ఇరాన్ పై యుద్ధంలో బ్రిటన్ కలిసిరాకపోవడంపై ట్రంప్ ఫైర్ – ముస్లిం ఓట్ల కోసం స్టార్మర్ పాకులాడుతున్నారని ఆరోపణ

## ఇరాన్ పై ఇజ్రాయెల్ , అమెరికా దాడులు- అగ్రరాజ్యానికి మద్దతుగా యుద్ధంలో చేరని బ్రిటన్- బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పై ట్రంప్ విమర్శలు





ఇరాన్ పై అమెరికా జరుపుతున్న దాడుల్లో బ్రిటన్ భాగస్వామి కాకపోవడంపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తమ దేశంలోని ముస్లిం ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. సోమవారం (యూఎస్ కాలమానం ప్రకారం) బ్రిటన్ కు చెందిన ఓ ప్రముఖ వార్తాపత్రికకు ఇచ్చిన టెలిఫోనిక్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "బ్రిటన్ ఇకపై గుర్తించదగిన దేశం కాదు. ప్రధాని స్టార్మర్ ముస్లిం ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పాకులాడుతున్నారు. ఆయన మాకు ఏ మాత్రం సహకరించలేదు. బ్రిటన్ నుంచి మాకు ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. మేము బ్రిటన్ ను చాలా ప్రేమిస్తాం. కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదు." – డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు బ్రిటన్ ప్రధాని రాజకీయ కారణాలతో ముస్లిం ఓటర్ల కోసం ప్రాకులాడుతున్నారా అని విలేకరి ప్రశ్నించగా, "అది నిజం కావచ్చు" అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. "లండన్ ఇప్పుడు చాలా మారిపోయింది. అక్కడ ఒక భయంకరమైన మేయర్ (సాదిఖ్ ఖాన్ ) ఉన్నాడు. అక్కడ ఇంకొంత మంది వ్యక్తులు ఉన్నారు. లండన్ ఇప్పుడు పూర్తిగా భిన్నమైన ప్రదేశం" అని ట్రంప్ విమర్శలు గుప్పించారు. స్టార్మర్ ఏమన్నారంటే వాస్తవానికి ఇంతకు ముందు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హౌస్ ఆఫ్ కామన్స్ లో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధవాతావరణంపై మాట్లాడారు. "ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో యునైటెడ్ కింగ్ డమ్ పాల్గొనలేదు. ఇది కావాలనే తీసుకున్న నిర్ణయం. పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలంటే, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం ఒక్కటే మార్గమని నేను భావిస్తున్నాను. అలాగే ఇరాన్ తన అణ్వస్త్ర ఆకాంక్షలను విరమించుకోవాలి. అలాగే పశ్చిమాసియాలో అస్థిరతకు కారణమయ్యే కార్యకలాపాలన్నింటినీ ఇరాన్ ఆపేయాలని మేము కోరుకుంటున్నాం. ఇది బ్రిటన్ ప్రభుత్వ దీర్ఘకాలిక విధానం" అని కీర్ స్టార్మర్ అన్నారు. అలాగే ట్రంప్ చేసిన విమర్శలపై స్టార్మర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు^ేశారు. 'మా నిర్ణయం పట్ల ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీ బ్రిటన్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఏది సరైనదో, దాన్నే నిర్ణయించడం నా బాధ్యత. అందుకే ఇరాన్ పై దాడి చేయకూడదనే నిర్ణయానికే నేను కట్టుబడి ఉన్నాను." – కీర్ స్టార్మర్ , బ్రిటన్ ప్రధాని మరోవైపు ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేయడాన్ని కీర్ స్టార్మర్ తప్పుపట్టారు. అది బ్రిటన్ మిత్రదేశాలకు, వాటి ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. బిటీష్ మిలటరీ బేస్ ల విషయం ఏమిటి అమెరికా తమ దాడుల కోసం బ్రిటీష్ స్థావరాలను ఉపయోగించుకోవడానికి అనుమతి కోరినట్లు స్టార్మర్ ధ్రువీకరించారు. అయితే తమ మిలటరీ బేస్ లు కేవలం 'రక్షణాత్మక ప్రయోజనాల' కోసం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్ క్షిపణులు సామాన్యులను, బ్రిటీష్ పౌరులను చంపకుండా, మా మిత్రదేశాల్లో విధ్వంసం సృష్టించకుండా ఆపే శక్తి, సామర్థ్యాలు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే బ్రిటీష్ స్థావరాల వినియోగాన్ని కేవలం రక్షణాత్మక చర్యలకే పరిమితం చేశాం. ఇరాన్ పై అమెరికా చేసే దాడుల్లో యూకే పాల్గొనదు" అని ఆయన తేల్చిచెప్పారు. రగులుతోన్న పశ్చిమాసియా ఫిబ్రవరి 28న ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేశాయి. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ/ రోరింగ్ లయన్ ' పేరుతో ఇరాన్ లోని కీలక సైనిక, అణు స్థావరాలపై దాడి చేశాయి. ఈ క్రమంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అతని కార్యాలయంలోనే అంతమొందించాయి. దీనితో టెహ్రాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్ తో పాటు, అమెరికా సైనిక స్థావరాలు కలిగిన బహ్రెయిన్ , కువైట్ , ఖతార్, యూఏఈ, జోర్డాన్ లపై క్షిపణులతో, డ్రోన్లతో దాడులు చేస్తోంది. దీనితో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. ప్రపంచ దేశాలు చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం చేసుకోవాలని చెబుతున్నప్పటికీ, యుద్ధం మాత్రం భయంకరంగా కొనసాగుతూనే ఉంది.

# అప్పుడు ఉక్రెయిన్ లో విధ్వంసం- ఇప్పుడు గల్ఫ్ దేశాలకు గుబులు - 'చీప్' డ్రోన్స్ తో ఇరాన్ ఖరీదైన యుద్ధం

## అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై ఇరాన్ సూసైడ్ డ్రోన్ల వరుస దాడులు- 16 లక్షల డ్రోన్‌ను కూల్చేందుకు 30 కోట్ల పాట్రియాట్ క్షిపణి వినియోగం- దీర్ఘకాల యుద్ధంలో గల్ఫ్ రక్షణ నిల్వలు ఖాళీ అయ్యే ప్రమాదం



ఇరాన్, ఇజ్రాయెల్– అమెరికా మధ్య కొనసాగుతున్న యుద్ధంతో గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయితే ఈ యుద్ధంలో ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లు ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరుస్తున్నాయి. తక్కువ ఖర్చుతో తయారయ్యే షాహెద్ సూసైడ్ డ్రోన్లు గల్ఫ్ దేశాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఫలితంగా ఆయా దేశాలకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా డ్రోన్ల శబ్దం ఉక్రెయిన్ యుద్ధంలో వినిపిస్తుండటం వార్తల్లో అందరం చూశాం. చాలా చౌకైన ఆ డ్రోన్లను మిత్రదేశమైన రష్యాకు ఇరాన్ అందించింది. ఆ డ్రోన్లతో రష్యా అక్కడ విధ్వంసం సృష్టించింది. ఇప్పుడు అదే డ్రోన్లను గల్ఫ్ దేశాల్లో అమెరికా స్థావరాలు, అగ్రరాజ్య మిత్రదేశాల బేస్ లపై ప్రయోగిస్తోంది. తద్వారా గల్ఫ్ దేశాలకు గుబులు పుట్టిస్తోంది.

లక్ష్యాన్ని చేరుకున్న వెంటనే!

అమెరికా– ఇజ్రాయెల్ వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ తక్కువ ధరలో పెద్దఎత్తున డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఇరాన్ తయారు చేస్తున్న షాహెద్–136 వన్‌వే అటాక్ డ్రోన్లు చిన్న క్రూయిజ్ మిస్సైళ్లలా పనిచేస్తాయి. ఇవి లక్ష్యాన్ని చేరుకున్న వెంటనే పేలిపోతాయి. కాబట్టి వీటిని సూసైడ్ డ్రోన్లుగా పిలుస్తారు. అమెరికా సైనిక స్థావరాలు, చమురు నిల్వలు, మౌలిక వసతులు, పౌర భవనాలపై దాడులు చేస్తున్నాయి. గల్ఫ్ దేశాలు అప్రమత్తమవుతున్నప్పటికీ, నిరంతర దాడులు వాటి రక్షణ వ్యవస్థలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి.

షాహెద్ డ్రోన్ల ఖర్చు హాట్ టాపిక్

ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురైన తర్వాత పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. దీనికి ప్రతీకారంగా అమెరికా మిత్ర దేశాలపై దాడులు తీవ్రతరం చేస్తామని ఇరాన్ ప్రకటించింది. ఆ ప్రకటనకు తగ్గట్టుగానే డ్రోన్ల వర్షం కురిపిస్తోంది. అయితే యుద్ధంలో ప్రధానంగా చర్చనీయాంశమవుతున్నది షాహెద్ డ్రోన్ల ఖర్చు. ఒక్కొక్కటి తయారీకి సుమారు 20 వేల డాలర్లు, అంటే సుమారు 16 లక్షల రూపాయల వరకు మాత్రమే ఖర్చవుతుంది. కానీ దానిని అడ్డుకునేందుకు గల్ఫ్ దేశాలు, అమెరికా వినియోగిస్తున్న రక్షణ క్షిపణుల ఖర్చు కోట్లు దాటుతోంది.

16 లక్షల డ్రోన్‌ను కూల్చేందుకు 30 కోట్ల క్షిపణి

ఉదాహరణకు, ఇజ్రాయెల్ ఉపయోగిస్తున్న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ నిర్వహించే ఐరన్ డోమ్ వ్యవస్థలో ఒక్క క్షిపణి ధర. 35- 45 లక్షల రూపాయల వరకు ఉంటుంది. విమానాల నుంచి ప్రయోగించే సైడ్‌వైండర్ క్షిపణుల ధర మరింత ఎక్కువ. ఇక అమెరికా ఉపయోగిస్తున్న యునైటెడ్ స్టేట్స్ ఆర్మీకి చెందిన పాట్రియాట్ మిస్సైల్ సిస్టమ్లో ఒక్క ఇంటర్‌సెప్టర్ క్షిపణి ధర 30 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుంది. అంటే 16 లక్షల డ్రోన్‌ను కూల్చేందుకు 30 కోట్ల క్షిపణి వినియోగించాల్సిన పరిస్థితి.

ఆయుధాలు తగ్గిపోతే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం

ఈ వ్యత్యాసమే ఇప్పుడు పాశ్చాత్య దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. యుద్ధం దీర్ఘకాలం సాగితే ఖరీదైన మిస్సైళ్ల నిల్వలు త్వరగా ఖాళీ కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గల్ఫ్‌లోని కొన్ని దేశాల్లో నిల్వలు తగ్గుతున్నాయని అంతర్గత అంచనాలు చెబుతున్నాయి. ఒకవైపు డ్రోన్లు భారీ సంఖ్యలో వస్తుండగా, మరోవైపు వాటిని అడ్డుకునే ఆయుధాలు తగ్గిపోతే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉంది.

యుద్ధాన్ని నిలిపివేయాల్సిన పరిస్థితి

సైనిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఇది అట్రిషన్ వార్ వ్యూహం. అంటే శత్రువును ఖర్చులతో అలిసిపోయేలా చేయడం. ఇరాన్ తక్కువ ఖర్చుతో వేలాది డ్రోన్లు తయారు చేసి ప్రయోగిస్తే, అమెరికాఇజ్రాయెల్‌లకు వాటిని అడ్డుకోవడం ఆర్థికంగా భారమవుతుంది. చివరకు ఆయుధాల కొరత, రాజకీయ ఒత్తిడి కారణంగా యుద్ధాన్ని నిలిపివేయాల్సిన పరిస్థితి రావచ్చని వారు భావిస్తున్నారు.

ఆధునిక యుద్ధాల్లో గేమ్‌చేంజర్‌లుగా!

గల్ఫ్ దేశాలు కూడా దౌత్యపరంగా పరిష్కారం కోరుతున్నట్లు సమాచారం. దీర్ఘకాల యుద్ధం తమ భద్రతకే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా ముప్పు అని అవి భావిస్తున్నాయి. చమురు సరఫరాలపై ప్రభావం పడితే ప్రపంచ మార్కెట్లపై కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి, తక్కువ ధరలో తయారయ్యే ఈ షాహెద్ డ్రోన్లు ఇప్పుడు ఆధునిక యుద్ధాల్లో గేమ్‌చేంజర్‌లుగా మారాయి. ఖరీదైన క్షిపణి వ్యవస్థలకే సవాల్ విసురుతున్నాయి. సాంకేతికత కంటే వ్యూహమే గెలుస్తుందనే సందేశాన్ని ఇరాన్ ఇస్తోంది. పశ్చిమాసియా పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా అమెరికా, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు తక్షణమే ప్రత్యామ్నాయ రక్షణ పద్ధతులు, దౌత్య మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే చవక డ్రోన్లు ఖరీదైన యుద్ధాన్ని మరింత క్లిష్టంగా మార్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# దళపతిని 27 నంబర్ వెంటాడుతోందా?

దీంతో విజయ్ తీవ్ర ఇబ్బందుల్ని, విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. దీనిపై సీబీఐ ఛార్జిషీట్ ధాకలు చేయడం, విజయ్‌ని ఢిల్లీకి విచారణకు పిలవడం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇప్పటికే టీవీకే అనే పేరుతో పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయ పార్టీల్లో గుబులు పుట్టించారు. భారీ బహిరంగ సభని ఏర్పాటు చేసి అభిమానులు, శ్రేయోభిలాషుల జయజయ ధ్వానాల మధ్య తన రాజకీయ పార్టీని ప్రకటించి రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టడం తెలిసిందే. అప్పటి నుంచే విజయ్ పొలిటికల్ ఎంట్రీ చుట్టూ నాటకీయ పరిణామాలు జరుగుతున్నాయి. అట్లీ- బన్నీ..సూర్య సైన్స్ ఫిక్షన్‌ని ఫాలో అవుతున్నారా? ఇందులో 27 అనే నంబర్ విజయ్‌ని కలవరపెడుతోందని నెట్టింట ప్రచారం మొదలైంది. ఇంతకీ 27 నంబర్ వెనకున్న స్టోరీ ఏంటీ? దానికీ దళపతి విజయ్ చుట్టూ జరుగుతున్న సంఘటనలకున్న సంబంధం ఏంటీ అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. విజయ్ ఫస్ట్ టైమ్ ప్రచార సభని సెప్టెంబర్ 27న కరూర్‌లో ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ ప్రచార సభ సందర్భంగా అక్కడ ఘోర విషాదం చోటు చేసుకుంది. విజయ్ రోడ్ షో నిర్వహించడంతో అక్కడ అంచనాకు మించి జనం రావడం, పోలీసులు అదుపు చేయలేకపోవడంతో ఘోర విషాదం చోటు చేసుకుని తొక్కిసలాట జరిగిన దాదాపు 40 మందికి పైనే మృతి చెందారు. ఫైనల్‌గా తెలుగు స్టార్‌నే నమ్ముకుంటున్నాడా? దీంతో విజయ్ తీవ్ర ఇబ్బందుల్ని, విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. దీనిపై సీబీఐ ఛార్జిషీట్ ధాకలు చేయడం, విజయ్‌ని ఢిల్లీకి విచారణకు పిలవడం తెలిసిందే. ఆ తరువాత అక్టోబర్ 27న విక్టిమ్ మీట్ పేరుతో కరూర్ తొక్కిసలాటలో ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాలని కలిసి విజయ్ ఓదార్చడం, దానిపై కూడా విమర్శలు వెల్లువెత్తడం జరిగింది. జయలలిత వీర విధేయుడు, అన్నాడీఎంకే పార్టీ బహిష్కృత నేత సెంగొట్టైయాన్ నవంబర్ 27న విజయ్ సమక్షంలో టీవీకే పార్టీలో చేరారు. తను టీవీకే పార్టీలో చేరడంతో తమిళ రాజకీయాల్లో సరికొత్త చర్చ మొదలైంది. ఈ విషయం పక్కన పెడితే జన నాయగన్ ఆడియోలాంచ్‌ని డిసెంబర్ 27న కౌలాలంపూర్‌లో నిర్వహించడం, అక్కడి అధికారులు దీన్ని రాజకీయ వేదికగా భావించే ఎలాంటి స్టేట్మెంట్‌లు ఇవ్వరాదని, అలా ఇస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చికలు జారీ చేశారు. వరుస సంఘటనలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న విజయ్‌కి ఆయన వైఫ్ సంగీత ఫిబ్రవరి 27న తనకు విజయ్ నుంచి విడాకులు కోరుతూ చెంగల్ పట్టు జిల్లా కోర్టులో పిటీషన్ వేయడం సంచలనం సృష్టిస్తోంది. 1999లో విజయ్, సంగీత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. విజయ్‌తో 27 ఏళ్ల బంధానికి గుడ్ బై చెబుతూ సంగీత కోర్టుకి ఎక్కడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఈ వరుస సంఘటనలన్నీ పరిశీలిస్తూ విజయ్‌ని 27 టెన్షన్ పెడుతూ ఎంటాడుతోందని, మార్చి 27 విడాకుల కేసులో విజయ్‌కి ఎలాంటి షాక్ తగలనుందోనని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

## పెళ్లి తర్వాత విజయ్, రష్మిక కీలక నిర్ణయం మెచ్చుకుంటున్న అభిమానులు





టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ తన సతీమణి రష్మిక మందన్నతో కలిసి తన సొంతూరుకు వెళ్లారు. పెళ్లి తర్వాత మొదటిసారిగా తన గ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూర్ మండలం, తుమ్మెన్‌పేటలో కుటుంబంతో కలిసి సందడి చేశారు. అక్కడ నూతనంగా నిర్మించిన ఇంట్లో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అలాగే ఊరందరికీ పెళ్లి విందు ఏర్పాటు చేశా. ఈ స్టార్ జంట రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన హీరో విజయ్ దేవరకొండ తన సతీమణి రష్మిక మందన్న, కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరు తుమ్మన్ పేటకు వెళ్లారు. నాగర్ కర్నూలు జిల్లాలోని బల్మూరు మండలంలో ఉన్న తుమ్మన్ పేట విజయ్ సొంతూరు. పెళ్లైన తర్వాత తొలిసారి సొంతూరుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు విజయ్ దేవరకొండ. దీంతో తుమ్మన్ పేట గ్రామస్థులు విజయ్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఈ గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకున్నారు విజయ్, రష్మిక. అలాగే స్థానిక ప్రజలందరికీ విజయ్ కుటుంబ సభ్యులు పెళ్లి విందు ఏర్పాటు చేశారు. అనంతరం రష్మిక, విజయ్ ఇద్దరూ అక్కడున్న ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ సొంత గ్రామంలో పెళ్లి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. "సొంత గ్రామంలో పెళ్లి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా జంటకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మన గ్రామానికి చాలా మంచి పనులు చేయాలని ఉంది. ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్దాం. ఇక్కడ మాకు సొంత ఇళ్లు, పొలమూ ఉన్నాయి. ఇక నుంచి తరుచుగా మన గ్రామానికి వస్తాను. అచ్చం పేట డివిజన్ లో ఉన్న 44 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9, 10వ తరగతి విద్యార్థులకు విజయ్ దేవరకొండ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున స్కాలర్ షిప్స్ అందిస్తాం" అన్నారు. మరోవైపు మార్చి 4న హైదరాబాద్ లో రష్మిక, విజయ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సినీప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయ్, రష్మిక ఇద్దరు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అలాగే వీరిద్దరి కలిసి రణబాలి చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన ఏందయ్యా సామీ సాంగ్ వైరలవుతుంది.

## సన్నీ లియోన్ 16 కోట్ల లగ్జరీ ఇల్లు చూశారా? ముంబై నడిబొడ్డున అద్భుతమైన పెంట్‌హౌస్





సినిమా ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సన్నీ లియోన్. కేవలం వెండి తెరపైనే కాకుండా వ్యాపారవేత్తగా కూడా ఆమె రాణిస్తున్నారు. ఇన్‌ఫేమస్ ఇన్నర్‌వేర్, అఫెట్టో సువాసనల శ్రేణి, చికా లోకా రెస్టారెంట్ వంటి ఎన్నో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయితే తాజాగా ప్రముఖ దర్శకురాలు ఫరా ఖాన్ తన 'ఫన్ విత్ ఫరా' షో కోసం సన్నీ నివాసానికి వెళ్లారు. అక్కడ సన్నీ తన వ్యక్తిగత జీవితం, అందమైన ఇల్లు మరియు తన పిల్లల గురించి పంచుకున్న ఆసక్తికర విశేషాలేంటో తెలుసుకుందాం. ఆమె ఒక అంతర్జాతీయ నటి.. ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త. ముంబైలోని అంధేరీలో ఆమెకు 16 కోట్ల రూపాయల విలువైన ఒక అందమైన పెంటౌస్ ఉంది. గత 15 ఏళ్లుగా తన భర్త డానియల్ వెబర్, ముగ్గురు పిల్లలతో కలిసి ఆమె అక్కడే నివసిస్తున్నారు. బయట ప్రపంచానికి ఆమె జీవితం చాలా రంగులమయంగా కనిపిస్తుంది, కానీ ఆ అందమైన గోడల వెనుక ఒక తల్లిగా ఆమె అనుభవించిన వేదన, కన్నీళ్లు ఎవరికీ తెలియవు. ఫరా ఖాన్ తో జరిపిన సంభాషణలో సన్నీ తన జీవితంలోని అత్యంత విషాదకరమైన క్షణాలను పంచుకున్నారు.

### సన్నీ లియోన్ 'కలల సౌధం'..

ముంబైలోని సన్నీ నివాసంలో అడుగుపెట్టగానే అద్దాలతో అలంకరించిన గ్రాండ్ ఎంట్రన్స్ లాబీ కనిపిస్తుంది. నలుపు మరియు తెలుపు రంగుల టైల్స్ తో ఈ ఇల్లు ఎంతో క్లాసీగా ఉంటుంది. లివింగ్ రూమ్ అంతా ఓపెన్ ఫ్లోర్ ప్లాన్ తో ఉండి, డైనింగ్ స్పేస్ తో కలిసిపోయి ఉంటుంది. ఇంటి లోపల ఉన్న పెయింటింగ్స్ మరియు కళాఖండాల్లో కొన్ని ఆమె ప్రపంచవ్యాప్తంగా సేకరించినవి కాగా, మరికొన్ని తన పిల్లలతో కలిసి స్వయంగా తయారు చేసినవి. నేపాల్ నుండి తెచ్చిన బుద్ధుడి పెయింటింగ్, పిల్లలతో కలిసి వేసిన న్యూయార్క్ స్కైలైన్ పెయింటింగ్ వంటివి ఈ ఇంటికి ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తాయి.

### ఐవీఎఫ్ ప్రయాణం


పిల్లల గురించి మాట్లాడుతున్నప్పుడు సన్నీ ఎంతో ఎమోషనల్ అయ్యారు. తల్లి కావాలనే కోరికతో ఐవీఎఫ్ (×ఎఖీ) పద్ధతిని ఎంచుకున్నప్పుడు.. దురదృష్టవశాత్తు నలుగురు ఆడపిల్లలను కోల్పోయినట్లు ఆమె వెల్లడించారు. "అది నా మనసును ముక్కలు చేసిన సంఘటన" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫరా ఖాన్ కూడా తనకు రెండుసార్లు ఐవీఎఫ్ విఫలమైందని గుర్తుచేసుకున్నారు. ఆ బాధాకరమైన ప్రయాణం తర్వాతే సన్నీ దంపతులు నిషాను దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. నిషా దత్తత తీసుకున్న బిడ్డ అనే విషయాన్ని తాము ముందుగానే ఆమెకు చెప్పామని సన్నీ తెలిపారు. సన్నీ పదేళ్ల కుమార్తె నిషా అప్పుడే ఒక ఆవిష్కర్తగా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె 'బూబాక్స్' (దీశీశీఏశీఞ) అనే వినూత్నమైన వస్తువును కనిపెట్టింది. ఇది ఒక టిష్యూ బాక్స్, దానికి అనుబంధంగా ఒక డస్ట్‌బిన్ ఉంటుంది, దీనివల్ల వాడిన టిష్యూలను వెంటనే పారేయడం సులభం అవుతుంది. ఈ ఆలోచనకు పేటెంట్ కూడా లభించిందని, తన కూతురు దీని ద్వారా డబ్బు కూడా సంపాదిస్తోందని సన్నీ గర్వంగా చెప్పుకొచ్చారు.

### అదిరిపోయే కిచెన్?..

దర్శకురాలు ఫరా ఖాన్ సన్నీ ఇంటి కిచెన్ చూసి అబ్బురపడ్డారు. తెలుపు రంగులో ఉండే విశాలమైన ఈ కిచెన్ లాస్ ఏంజిల్స్ లోని ఇళ్ల తరహాలో ఉంటుందని ఆమె కితాబిచ్చారు. అలాగే పచ్చదనంతో నిండిన విశాలమైన బాల్కనీ డెక్ కూడా ఈ ఇంటికి ప్రధాన ఆకర్షణ. ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరడానికి ఇది ఒక చక్కని ప్రదేశం. గ్లామర్ లోకంలో ఎంత బిజీగా ఉన్నా, సన్నీ లియోన్ తన ఇంటిని మరియు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో ఈ ఎపిసోడ్ ద్వారా అర్థమవుతుంది. కష్టాలను ఎదుర్కొని నిలబడిన ఆమె ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం.

## పెద్ది ప్రీ రిలీజ్ విధ్వంసం.. నాన్-థియేట్రికల్‌లో రామ్ చరణ్ సునామీ..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పెద్ది'. ఉప్పెన సంచలనం తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తోన్న రెండో సినిమా ఇది. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీగా హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన చికిరి సాంగ్ యూట్యూబ్ లో సంచలనం సృష్టించింది. ఇక ఇప్పుడు రెండో సింగిల్ 'రాయ్ రాయ్ రా రా' విడుదలపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఒక స్టార్ హీరో అసలైన స్టామినా ఏంటనేది ఒక ఫ్లాప్ వచ్చిన తర్వాతే స్పష్టంగా బయటపడుతుంది. గేమ్ ఛేంజర్ లాంటి అనూహ్యమైన ఫలితం తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మార్కెట్ ఎలా ఉండబోతోందా అని లెక్కలు వేసుకున్న ట్రేడ్ పండితుల మైండ్ బ్లాక్ చేస్తోంది ఆయన తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ చూస్తుంటే ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. ఏప్రిల్ 30న సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా.. రిలీజ్‌కు ముందే నాన్-థియేట్రికల్ మార్కెట్‌లో రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అసలు థియేటర్లలో ఇంకా ఒక్క టికెట్ కూడా తెగకముందే ఈ రేంజ్ బిజినెస్ జరుగుతుందంటే.. బాక్సాఫీస్ దగ్గర రామ్ చరణ్ బ్రాండ్ వాల్యూ ఏంటో, గ్లోబల్ స్టార్ ఇమేజ్ పవర్ ఏంటో ట్రేడ్ వర్గాలకు అర్థమైపోతోంది. ప్రీ రిలీజ్ పరంగా రికార్డులు తిరగరాస్తూ ట్రేడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది పెద్ది ఇప్పుడు. ముఖ్యంగా ాు రైట్స్ పరంగా ఈ చిత్రం టాప్ లేపేస్తుంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను ప్రముఖ దిగ్గజ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కళ్లు చెదిరే ధరకు దక్కించుకున్నట్లు సమాచారం. అన్ని భాషలకు కలిపి ఏకంగా రూ. 115 కోట్ల నుంచి రూ. 130 కోట్ల మేర నెట్‌ఫ్లిక్స్ డీల్ క్లోజ్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పాన్ ఇండియా వైడ్‌గా చరణ్‌కు ఉన్న రీచ్, ముఖ్యంగా నార్త్ మార్కెట్‌లో ఆయనకున్న క్రేజ్ వల్లే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ఈ స్థాయిలో పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చాయి. ఒక రకంగా చెప్పాలంటే కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే నిర్మాతలకు చాలా వరకు బడ్జెట్ రికవరీ అయిపోయినట్లే లెక్క. ఇక టెలివిజన్ శాటిలైట్, ఆడియో హక్కుల విషయానికొస్తే.. ఇక్కడ కూడా చరణ్ తన మార్క్ చూపిస్తున్నాడు. 'పెద్ది' ఆల్ లాంగ్వేజెస్ శాటిలైట్ రైట్స్ సుమారు రూ. 50 కోట్ల నుంచి రూ. 70 కోట్ల మధ్య అమ్ముడుపోయే అవకాశం ఉందని ట్రేడ్ పండితుల అంచనా. ఇందులో కేవలం తెలుగు వెర్షన్ శాటిలైట్ హక్కులే రూ. 35 నుంచి 40 కోట్ల రేంజ్‌లో పలుకుతుండగా.. హిందీ, ఇతర భాషల హక్కుల ద్వారా మరో రూ. 20 నుంచి 30 కోట్లు వచ్చే ఛాన్స్ ఉంది. మరోవైపు మ్యూజిక్ రైట్స్‌ను కూడా ప్రముఖ ఆడియో సంస్థ టీ-సిరీస్ ఏకంగా రూ. 35 కోట్లు వెచ్చించి సొంతం చేసుకోవడం గమనార్హం. ఆడియో పరంగా ఈ రేంజ్ ఫిగర్ రావడం ట్రేడ్‌ను ఆశ్చర్యపరుస్తోంది. ఇప్పటికే విడుదలైన చికిరీ చికిరీ పాట రప్ఫాడిస్తుంది.. ఏఆర్ రెహ్మాన్ బ్రాండ్ వ్యాల్యూ కూడా మ్యూజిక్ రైట్స్‌కు హెల్ప్ అవుతుంది. ఇండియాలోనే కాదు ఓవర్సీస్‌లోనూ 'పెద్ది' క్రేజ్ మామూలుగా లేదు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఏర్పడిన ఫాలోయింగ్ దృష్ట్యా.. ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్ సునాయాసంగా రూ. 40 కోట్లకు పైగానే అమ్ముడుపోయాయని తెలుస్తుంది. ఇవన్నీ కలుపుకుంటే.. ఓటీటీ, శాటిలైట్, ఆడియో, ఓవర్సీస్ రూపంలో 'పెద్ది' నాన్-థియేట్రికల్ బిజినెస్ అప్పుడే రూ. 275 కోట్లను ఈజీగా దాటేసింది. అంటే థియేట్రికల్ రిలీజ్‌కు ముందే.. ఏ మాత్రం రిస్క్ లేకుండా నిర్మాతలు సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయారన్నమాట. చరణ్ బ్రాండ్ మాత్రమే ఈ స్థాయి ప్రీ-రిలీజ్ బిజినెస్‌ను ఏకపక్షంగా డ్రైవ్ చేస్తుందని ఇండస్ట్రీ అనలిస్టులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. బుచ్చిబాబు సాన ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. మొత్తంగా చూసుకుంటే ఒక ఫ్లాప్ ఎఫెక్ట్ తన బిజినెస్ పై ఏమాత్రం పడకుండా మెగా వారసుడు పర్ఫెక్ట్‌గా రప్ఫాడిస్తున్నాడు. ముందు సినిమా ఫలితం ఎలా ఉన్నా, అది చరణ్ బాక్సాఫీస్ పుల్‌ను ఇసుమంత కూడా డ్యామేజ్ చేయలేకపోయిందని 'పెద్ది' లెక్కలు నిరూపిస్తున్నాయి. ఏప్రిల్ 30న బరిలో దిగుతున్న ఈ చిత్రం, కేవలం నాన్-థియేట్రికల్‌గానే కాదు, థియేట్రికల్ బిజినెస్‌లోనూ భారీ సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. చూడాలిక.. ఏం జరగబోతుందో..?




## కియారా అందాల విధ్వంసం.. టాక్సిక్ రొమాంటిక్ తబాహీ.. ఫ్యాన్స్ డిజప్పాయింట్..!

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.



ఇదివరకు విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటిస్తున్నారు. అయితే తాజాగా ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. యశ్, కియారా ఆద్వానిల మధ్య సాగే 'తబాహీ..' ఈ పాటను విశాల్ మిశ్రా ఆలపించగా రామజోగయ్య శాస్త్రి తెలుగు సాహిత్యం రాశారు. రాకింగ్ స్టార్ యశ్, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సినిమా టాక్సిక్. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా 'తబాహీ' అనే సాంగ్ ఆడియోను మేకర్స్ విడుదల చేశారు. హిందీలో 'తబాహీ' అంటే విధ్వంసం అని అర్థం. టైటిల్‌కు తగ్గట్లుగానే ఈ పాట ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాలతో వస్తున్న ఈ సినిమా నుంచి వచ్చిన ఈ రొమాంటిక్ ట్రాక్ ఆడియో మ్యూజిక్ లవర్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ పాట కోసం రిలీజ్ చేసిన పోస్టర్స్ చూస్తుంటే కియారా అద్వానీ అందాల విధ్వంసమే కనిపిస్తోంది. యశ్ ఆమెను ఎత్తుకుని అలా రొమాంటిక్‌గా నడుస్తున్న స్టిల్ నెటిజన్లకు పిచ్చ పిచ్చగా నచ్చేసింది. వీళ్లిద్దరి కెమిస్ట్రీ తెరపై వేరే లెవెల్‌లో ఉండబోతుందని ఈ ఒక్క పోస్టర్‌తోనే అర్థమైపోతోంది. అంతా బాగానే ఉన్నా.. పాట విన్నాక ఆడియన్స్ మాత్రం బాగా డిసప్పాయింట్ అయ్యారు. ఈ పోస్టర్స్‌లో గమనించాల్సిన మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. కియారా కళ్ళకు ఉన్న స్పెషల్ లుక్. దీన్ని బట్టి చూస్తే సినిమాలో కియారా బ్లైండ్ రోల్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒక భారీ కమర్షియల్ సినిమాలో స్టార్ హీరోయిన్ ఇలాంటి ఛాలెంజింగ్ రోల్ చేయడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. అయితే ఈ సాంగ్ రిలీజ్ తర్వాత ఫ్యాన్స్ మాత్రం కాస్త హర్ట్ అయ్యారు. కియారా, యశ్ కాంబోలో అదిరిపోయే విజువల్స్‌తో కనీసం లిరికల్ వీడియో అయినా వస్తుందని యశ్ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ మేకర్స్ కేవలం ఆడియోను మాత్రమే వదిలి ఫ్యాన్స్‌ను డిజప్పాయింట్ చేశారు. విజువల్ ట్రీట్ మిస్ అవ్వడంతో సోషల్ మీడియాలో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీడియో గ్లింప్స్ లేదా మేకింగ్ షాట్స్ లాంటివి ఏమైనా జోడించి ఉంటే ఈ పాటకు మరింత బజ్ వచ్చేదని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ పాట ట్యూన్, సింగింగ్ విషయానికి వస్తే.. బాలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ విశాల్ మిశ్రా తన మార్క్ చూపించాడు. ఈ 'తబాహీ' పాటకు స్వయంగా ఆయనే మ్యూజిక్ కంపోజ్ చేయడంతో పాటు తనదైన స్టైల్లో అద్భుతంగా పాడాడు. విశాల్ వాయిస్‌లోని మ్యాజిక్ ఈ రొమాంటిక్ ట్రాక్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. లిరిక్స్ కూడా క్యాచీగా ఉండటంతో ఆడియో పరంగా ఈ పాట చార్ట్‌బస్టర్‌గా నిలవడం గ్యారెంటీ అనిపిస్తోంది. వీడియో లేకపోయినా, కేవలం ఆడియోతోనే ఈ రేంజ్ రెస్పాన్స్ వస్తుందంటే రేపు థియేటర్లలో విజువల్స్‌తో కలిపి చూస్తే ఇంకెంత ఇంపాక్ట్ ఉంటుందో ఊహించుకోవచ్చు. మార్చి 19న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'టాక్సిక్' ప్రమోషన్స్ జోరును మేకర్స్ అమాంతం పెంచేశారు. వరుస అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నారు. కియారా అద్వానీ గ్లామర్ ప్లస్ బ్లైండ్ క్యారెక్టర్, విశాల్ మిశ్రా మ్యూజిక్, దానికి తోడు యశ్ స్వాగ్.. ఇవన్నీ కలిపి మార్చి 19న బాక్సాఫీస్ దగ్గర నిజమైన 'తబాహీ' సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. ఫ్యాన్స్ ఆశిస్తున్నట్లుగా త్వరలోనే ఈ పాట తాలూకు వీడియో గ్లింప్స్ కూడా బయటకు వస్తుందేమో చూడాలి. సినిమా అయితే అనుకున్న టైమ్‌కు వచ్చేస్తుంది. రాబోయే 10 రోజుల్లో సినిమాకు సంబంధించిన మరిన్ని ప్రమోషన్స్ జరగబోతున్నాయి.

## అల్లు శిరీష్ రిసెప్షన్‌లో 1000 కోట్ల క్లబ్ డైరెక్టర్

అట్లీ కేవలం ఒక అతిథిగా మాత్రమే కాకుండా, అల్లు కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ఈ వేడుకలో కనిపించారు.



ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో దర్శకుడు అట్లీ పేరు ఒక సంచలనం. సినిమాతో వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరిన ఈ యంగ్ డైరెక్టర్ క్రేజ్ రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. అందుకే ఆయన ఎక్కడ కనిపించినా అది హాట్ టాపిక్ అవుతోంది. తాజాగా అల్లు శిరీష్ - నైనికల ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌లో అట్లీ ప్రత్యక్షమవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. గతంలో అంబానీ ఇంట జరిగిన అపర కుబేరుల వివాహ వేడుకలో సందడి చేసిన అట్లీ.. ఇప్పుడు మళ్ళీ తన ప్రాధాన్యతా క్రమంలో అల్లు వారి వేడుకలో మెరవడం విశేషం. అట్లీ- బన్నీ..సూర్య సైన్స్ ఫిక్షన్‌ని ఫాలో అవుతున్నారా? ాంజవతీఅంవఎవత్ ఈ వేడుకలో అట్లీ తన స్టైలిష్ లుక్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. ఖరీదైన సూట్ ధరించి ఎంతో క్లాసీగా విచ్చేసిన ఆయన వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా విందులో టాలీవుడ్ దిగ్గజాల నడుమ అట్లీ మెరిసిపోయాడు. ఇదే వెన్యూ వద్ద కామెడీ కింగ్ బ్రహ్మీ సరదాగా ముచ్చటించడం చూస్తుంటే వేదికకు వెలుగు వచ్చింది. అట్లీ కేవలం ఒక అతిథిగా మాత్రమే కాకుండా, అల్లు కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ఈ వేడుకలో కనిపించారు. దీనికి ప్రధాన కారణం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో అతడు చేస్తున్న భారీ ప్రాజెక్ట్. వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ మూవీ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. భారతీయ సినీ చరిత్రలోనే మరో టెక్నికల్ వండర్‌ను, అల్లు అర్జున్‌కు మరో 1000 కోట్ల క్లబ్ సినిమాను అట్లీ అందించబోతున్నాడనే అంచనాలతో ప్రపంచం కళ్లన్నీ ఇప్పుడు ఈ దర్శకుడిపైనే ఉన్నాయి. ాశ్రీంశీ =ఘుఎ - ఫైనల్‌గా తెలుగు స్టార్‌నే నమ్ముకుంటున్నాడా? ఈ గ్రాండ్ రిసెప్షన్‌లో అట్లీతో పాటు టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు కూడా సందడి చేశారు. మెగా బ్రదర్ నాగబాబు, ఆయన ఫ్యామిలీ, ప్రముఖ నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఆస్కార్ విజేత చంద్రబోస్ వంటి దిగ్గజాలు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇంతమంది సెలబ్రిటీల మధ్య అట్లీ ప్రత్యేకంగా నిలవడం ఆయన ప్రస్తుత పాన్ ఇండియా ఇమేజ్‌కు అద్దం పడుతోంది. మొత్తానికి అంబానీల వెడ్డింగ్ తర్వాత అట్లీ అటెండ్ అయిన టాప్ 5 వెడ్డింగ్స్‌లో అల్లు శిరీష్ వివాహ వేడుక చేరిపోయింది. ఒకవైపు భారీ సినిమాతో సెట్లో బిజీగా ఉన్నా.. అల్లు అర్జున్‌తో ఉన్న స్నేహం కోసం అట్లీ సమయం కేటాయించి రావడం మెగా అభిమానులను ఖుషీ చేస్తోంది. అయితే అప్పట్లో అనంత్ అంబానీ పెళ్లి కోసం అట్లీ ఒక 10ని.ల యానిమేటెడ్ ఫిలిమ్‌ని కూడా చిత్రీకరించడం ఆసక్తిని కలిగించింది. మార్చి 6న జరగనున్న ప్రధాన వివాహ ఘట్టానికి కూడా మరికొంతమంది స్టార్స్ విచ్చేసే అవకాశం ఉంది.

## ఫైనల్‌గా తెలుగు స్టార్‌నే నమ్ముకుంటున్నాడా?

ఈ నేపథ్యంలోనే బోయపాటి శ్రీను బాలీవుడ్ హీరోని పక్కన పెట్టి తెలుగు హీరోనే నమ్ముకుంటున్నాడని, ఫైనల్‌గా రానాతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి.



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ చాలా వరకు పాన్ ఇండియా మూవీస్ కోసం పరుగులు పెడుతున్నారు. అయితే కొంత మంది మాత్రం ఆ రేసులో వెనుకబడిపోతున్నారు. ఎలాగైనా ఆ ట్రాక్‌లోకి వెళ్లాలని కొంత మంది ప్రయత్నిస్తుంటే మరి కొంత మంది విఫలమవుతున్నారు. అయినా సరే పట్టువదలని విక్రమార్కుల్లా ట్రై చేస్తూనే ఉన్నారు. ఈ జాబితాలో ముందు వరుసలో నిలుస్తున్నాడు యాక్షన్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను. టాలీవుడ్‌లో హార్డ్ కోర్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బోయపాటి ఇంత వరకు పాన్ ఇండియా సినిమా చేయలేదు. అట్లీ- బన్నీ..సూర్య సైన్స్ ఫిక్షన్‌ని ఫాలో అవుతున్నారా? ఒక సారి ట్రై చేసి విఫలమయ్యాడు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి చేసిన -అఖండ 2-ని పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేశాడే కానీ అనుకున్న విధంగా సక్సెస్ కాలేకపోయాడు. బ్లాక్ బస్టర్ హిట్ ఫిల్మ్ -అఖండ-కు సీక్వెల్‌గా రూపొందిన ఈ మూవీ తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ అయింది కానీ తెలుగులో తప్ప ఎక్కడా సౌండ్ చేయలేకపోయింది. తెలుగులో కూడా అనుకున్న విధంగా ఆకట్టుకోలేకపోయినా కొంత వరకు ఫరవాలేదు అనిపించింది. ాశ్రీంశీ =ఘుఎ - కల్ట్ హారర్‌లో కిల్లర్ కాంబినేషన్! దీంతో బోయపాటి శ్రీను పాన్ ఇండియా డ్రీమ్ డ్రీమ్‌గానే మిగిలిపోయింది. దీంతో ఈ సారి కచ్చితంగా పాన్ ఇండియా మూవీతో రచ్చ చేయాల్సిందేనని కంకణం కట్టుకున్న బోయపాటి దీని కోసం బాలీవుడ్ హీరోల వెంటపడ్డాడు. -ధురంధర్-తో వరల్డ్ వైడ్‌గా సంచలనం సృష్టిస్తున్న క్రేజీ స్టార్ రణ్‌వీర్ సింగ్‌ని తన తదుపరి పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం బోయపాటి ఎంచుకున్నాడని, తనకు స్టోరీ కూడా చెప్పాడని వార్తలు షికారు చేశాయి. అయితే రీసెంట్‌గా రణ్‌వీర్ సింగ్ -ధురంధర్- మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సెంటిమెంట్ ని ఆ నటుడు నమ్ముతాడా? ఈ నేపథ్యంలో రణ్‌వీర్‌తో సినిమాలు చేయాలని బాలీవుడ్ డైరెక్టర్లు చాలా మంది అతని వెంటపడుతున్నారు. దీంతో బోయపాటి ప్రాజెక్ట్ ఇప్పట్లో పట్టాలెక్కడం కష్టమని, ఈ ప్రాజెక్ట్‌ని రణ్‌వీర్ హోల్డ్‌లో పెట్టారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే బోయపాటి శ్రీను బాలీవుడ్ హీరోని పక్కన పెట్టి తెలుగు హీరోనే నమ్ముకుంటున్నాడని, ఫైనల్‌గా రానాతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. రానాకు దక్షిణాదితో పాటు ఉత్తరాది ప్రేక్షకుల్లోనూ మంచి క్రేజ్ ఉండటంతో తన స్క్రిప్ట్‌కి రానానే పర్‌ఫెక్ట్ అని బోయపాటి భావిస్తున్నాడని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. అంతే కాకుండా రణ్‌వీర్‌కు వినిపించిన స్టోరీనే రానాతో చేయాలని, అంతే కాకుండా ఇంత వరకు చేయని భారీ స్కేల్‌లో ఈ మూవీని తెరపైకి తీసుకురావాలని దర్శకుడు బోయపాటి శ్రీను ప్లాన్ చేస్తున్నట్టుగా చెబుతున్నారు. ఈ సారైనా బోయపాటి అనుకున్న స్థాయిలో పాన్ ఇండియా సక్సెస్‌ని సాధిస్తాడా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరం...



మెదక్//మార్చి 03 (ఆకాంక్ష) : మెదక్ జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మరియు ప్లాన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన "బాల్య వివాహ ముక్త భారత్" ప్రచార గోడ పత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును చీకటిలో నెట్టే సామాజిక దురాచారమని పేర్కొన్నారు. చిన్న వయస్సులో వివాహం జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, స్వయం అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టగలమని ఆమె స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, తల్లిదండ్రుల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. బాలికల విద్యాభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, పాఠశాలలు, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. బాల్య వివాహాల నివారణకు చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, శాఖల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

### చంద్రగ్రహణం సందర్భంగా

## ఏడుపాయల వనదుర్గామాత ఆలయం మూసివేత...



మెదక్//మార్చి 03 (ఆకాంక్ష) : చంద్రగ్రహణం నేపథ్యంలో మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గా మాత ఆలయంను మంగళవారం ఉదయం తాత్కాలికంగా మూసివేశారు. గ్రహణ సమయాల్లో ఆగమ శాస్త్ర నియమావళి ప్రకారం ఆలయ కార్యకలాపాలను నిలిపివేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. గ్రహణానికి ముందు వేకువ జామున 5 గంటలకు అమ్మవారికి విశేష



అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 6 గంటలకు ఆలయ ద్వారాలను భక్తుల దర్శనార్థం మూసివేశారు. గ్రహణ కాలమంతా ఆలయంలో సాధారణ దర్శనాలు, ప్రత్యేక పూజలు నిలిపివేయబడ్డాయి. బుధవారం వేకువ జామున ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత ఉదయం 8 గంటల నుంచి అమ్మవారి దర్శనాన్ని యథావిధిగా పునఃప్రారంభిస్తామని ఆలయ ఈవో వీరేశం, అర్చకులు వెల్లడించారు. భక్తులు ఆలయ నియమాలను గౌరవిస్తూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. చంద్రగ్రహణం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకునే అవకాశమున్నందున, శాంతి భద్రతల దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

## జడ్చర్లలో మార్చురీ ఘటనపై ప్రభుత్వం సీరియస్...



జడ్చర్ల//మార్చి 03 (ఆకాంక్ష) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి మార్చురీలో శవాన్ని కుక్క పీక్కుతిన్న అమానవీయ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందిస్తూ తక్షణ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ సంఘటన మానవత్వానికే మాయని మచ్చగా నిలిచిందన్నారు. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. జే. అజయ్ కుమార్ నేడు జడ్చర్లకు చేరుకుని సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టనున్నారు. మార్చురీ నిర్వహణలో నిర్లక్ష్యం, భద్రతా లోపాలపై వివరాలు సేకరించనున్నారు. ఆసుపత్రి సిబ్బంది బాధ్యతలపై కూడా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిసింది. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరోసారి ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు విచారణ నివేదిక సమర్పించిన వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. జిల్లాలో ఈ ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

## కేతు గ్రస్త చంద్రగ్రహణం ప్రభావం...

### ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం తాత్కాలిక మూసివేత...



ఓదెల//మార్చి 03 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయంలో కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. శాస్త్రోక్త నియమాలు, ఆగమ శాస్త్ర విధానాలను అనుసరించి ఆలయాన్ని మూసివేసినట్లు దేవస్థాన నిర్వాహకులు తెలిపారు. మార్చి 3, 2026 మంగళవారం రోజున చంద్రగ్రహణం సంభవించడంతో గ్రహణ కాలమంతా భక్తులకు స్వామివారి దర్శనం నిలిపి వేయబడింది. గ్రహణం ముగిసిన అనంతరం ఆలయంలో సంప్రదాయ ప్రకారం శుద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం శుద్ధి చేసి పుణ్యాహవచనం నిర్వహించిన తర్వాతే తిరిగి నిత్య పూజలు ప్రారంభమవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో మార్చి 4, 2026 బుధవారం ఉదయం 7:30 గంటల నుంచి స్వామివారి సాధారణ దర్శనాలు పునఃప్రారంభమవుతాయని ఆలయ కమిటీ స్పష్టం చేసింది. గ్రహణం నేపథ్యంలో ఆలయానికి విచ్చేసే భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరింది. ప్రతి గ్రహణ సమయాన శాస్త్రోక్త విధానాలను కచ్చితంగా పాటించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ పరిపాలన చర్యలు చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

## పంతులు చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకుల మృతి...



హైదరాబాద్//మార్చి 03 (ఆకాంక్ష) : హైదరాబాద్ నగరంలోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. పంతులు చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు నీటిలో మునిగి మృతి చెందడం స్థానికులను కలచివేసింది. పోలీసుల వివరాల ప్రకారం విశ్వకర్మ కాలనీలో నివాసముంటున్న సాగర్ (17), అభిషేక్ (17) అనే ఇద్దరు యువకులు మధ్యాహ్నం సమయంలో సమీపంలోని పంతులు చెరువుకు ఈత కొట్టేందుకు వెళ్లారు. ఈ క్రమంలో వారు లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదవశాత్తూ మునిగిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే సూరారం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కొంతసేపటి తర్వాత ఇద్దరి మృతదేహాలను చెరువులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనతో విశ్వకర్మ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువకుల మృతిపై కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సూరారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చెరువులో ఈత కొట్టేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో అమానుష ఘటన...

### మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న దృశ్యం కలకలం...

### బీఆర్ఎస్ ఆందోళనలతో రంగంలోకి ప్రభుత్వం...

### నలుగురు సిబ్బందిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు...



జడ్చర్ల//మార్చి 03 (ఆకాంక్ష) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న అమానుష ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టగా, బాధ్యులుగా గుర్తించిన నలుగురు సిబ్బందిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జడ్చర్ల మండలం నాగసాల గ్రామానికి చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందినట్లు సమాచారం. రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు దానిని జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. మృతదేహం ఆస్పత్రికి చేరిందన్న సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో మార్చురీ ప్రాంతం నుంచి కుక్కల శబ్దం వినిపించడంతో అనుమానం వచ్చిన బంధువులు అక్కడికి వెళ్లి చూడగా, ఓ కుక్క మృతదేహాన్ని పీక్కుతింటున్న దృశ్యం కనిపించడంతో వారు షాక్‌కు గురయ్యారు. వెంటనే ఘటనను వీడియోగా చిత్రీకరించి ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహాల భద్రతలో ఘోర వైఫల్యం చోటుచేసుకుందని ఆరోపిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆస్పత్రి వద్ద ఆందోళనలకు దిగడంతో విషయం రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వానికి నివేదిక అందించడంతో వెంటనే ఉన్నతాధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. విచారణలో మార్చురీలో మృతదేహాలను భద్రపరచేందుకు తగిన ఫ్రీజర్ సౌకర్యాలు లేకపోవడం, భద్రతా చర్యలు పాటించకపోవడం, సిబ్బంది పర్యవేక్షణ లోపించడం వంటి అంశాలు బయటపడ్డాయి. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యమే ఘటనకు ప్రధాన కారణమని అధికారులు నిర్ధారించారు. దీనితో బాధ్యులుగా గుర్తించిన నలుగురు సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేస్తూ వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల మార్చురీల పరిస్థితిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఘటనపై ప్రజలు, సామాజిక సంస్థలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మృతదేహాల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆస్పత్రి పరిపాలనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## హైదరాబాద్ మియాపూర్‌లో ప్రేమ వివాదంతో యువతి బలవన్మరణం...



హైదరాబాద్//మార్చి 03 (ఆకాంక్ష) : హైదరాబాద్ నగరంలోని మియాపూర్ ఠాణా పరిధిలో ఓ యువతి బలవన్మరణానికి పాల్పడిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమై ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా నారాయణ ఖేడ్‌కు చెందిన మేఘావత్ సోనిబాయి (20) మియాపూర్ మక్త ప్రాంతంలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్‌లో గత ఏడాది కాలంగా స్టాఫ్ నర్సుగా విధులు నిర్వర్తిస్తోంది. సమీపంలోని రెడ్డి ఎన్‌క్లేవ్‌లో ఉన్న ఓ పీజీ హాస్టల్‌లో ఆమె నివసిస్తోంది. సోమవారం ఉదయం సోనిబాయి విధులకు హాజరుకాకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. తోటి స్నేహితులు తమ తమ పనులకు వెళ్లిపోయారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో విధులు ముగించుకుని హాస్టల్‌కు వచ్చిన సహచరులు సోనిబాయి గది తలుపులు లోపల నుంచి మూసివేసి ఉండటాన్ని గమనించారు. పలుమార్లు పిలిచినా స్పందన రాకపోవడంతో హాస్టల్ యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. అనుమానం వచ్చిన యాజమాన్యం కిటికీ ద్వారా గదిలోకి చూడగా, చున్నీతో ఉరి వేసుకుని సోనిబాయి వేలాడుతూ కనిపించింది. వెంటనే గది తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన స్నేహితులు ఆమెను కిందికి దించి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికు తరలించారు. సోనిబాయి తన స్వగ్రామానికి చెందిన ఓ యువకుడితో ప్రేమలో ఉన్నట్లు, ఇటీవల ఇద్దరి మధ్య తలెత్తిన వివాదం కారణంగా మనస్థాపానికి గురై ఈ దారుణ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో హాస్టల్ వాసుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## సైబరాబాద్‌లో ఫిర్యాదు చేసిన రేణు దేశాయ్...


### సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలకు శ్రీకారం...




హైదరాబాద్//మార్చి 03 (ఆకాంక్ష) : సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వరుస వేధింపుల నేపథ్యంలో టాలీవుడ్ నటి, సామాజిక కార్యకర్త రేణు దేశాయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత కొంత కాలంగా తన వ్యక్తిగత జీవితం, పిల్లల భవిష్యత్తు, అలాగే తాను చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలపై కొందరు నెటిజన్లు అత్యంత దారుణంగా, అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలను సాకుగా చూపుతూ సామాజిక మాధ్యమాల్లో అవమానకర వ్యాఖ్యలు చేయడం సహించబోనని స్పష్టం చేసిన ఆమె, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ విభాగం డీసీపీని స్వయంగా కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు. తనపై అత్యంత అసభ్య పదజాలంతో దాడులు చేస్తున్న నాలుగు నిర్దిష్ట సోషల్ మీడియా ఖాతాలను గుర్తించిన రేణు దేశాయ్, వాటికి సంబంధించిన స్క్రీన్‌షాట్లు మరియు ఇతర ఆధారాలను పోలీసులకు సమర్పించినట్లు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ తరహా దాడులు వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని, ఇలాంటి చర్యలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదును స్వీకరించిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, వేధింపులపై సున్నితంగా స్పందిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. సెలబ్రిటీలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దూషణలు, వ్యక్తిగత దాడులపై ఇటీవలి కాలంలో అనేక ఫిర్యాదులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో రేణు దేశాయ్ తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుత ప్రవర్తనపై మరింత చర్చకు దారి తీసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఫేక్ న్యూస్‌పై తనికెళ్ల భరణి ఆవేదన...

### యూట్యూబ్ తప్పుడు ప్రచారాలపై ఘాటు స్పందన...



హైదరాబాద్//మార్చి 03 (ఆకాంక్ష) : డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఫేక్ న్యూస్ సమస్య మరింత తీవ్రమవుతోంది. ముఖ్యంగా సినీ ప్రముఖుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకుని నిర్ధారణ లేని కథనాలు సృష్టించి వైరల్ చేయడం ఇటీవలి కాలంలో సాధారణంగా మారింది. వ్యూస్ కోసం సంచలనాత్మక థంబ్‌నెయిల్స్, ఆధారాలు లేని కథనాలు ప్రచారం చేయడంపై సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో సీనియర్ నటుడు, రచయిత తనికెళ్ల భరణి కూడా ఫేక్ న్యూస్ బారిన పడ్డారు. గత కొన్ని రోజులుగా యూట్యూబ్‌లో ఆయన ఆస్తులు, వ్యక్తిగత జీవితం గురించి పలు తప్పుడు వీడియోలు వైరల్ అవుతున్నాయి. తన ఇంటి ముందు అరడజను ఖరీదైన కార్లు నిలిపి ఉన్నాయని, కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయంటూ ప్రచారం జరగడంతో ఈ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సోషల్ మీడియా వేదికగా వేగంగా వ్యాపించిన ఈ వీడియోలు అనేకమందిని గందరగోళానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలో తనికెళ్ల భరణి స్వయంగా వీడియో విడుదల చేసి స్పందించారు. ఇటీవల నా ఆస్తులు చూసి అందరూ షాక్ అవ్వాల్సిందే అని రాశారు. కానీ ఆ వార్తలు చూసి నేనే షాక్ అయ్యాను" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తన ఇంటి ముందు ఖరీదైన కార్లు ఉన్నాయంటూ చూపిస్తున్న వీడియోల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఆ వార్తలు చూసి తాను, తన కుటుంబ సభ్యులు కలిసి నవ్వుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో తాను ఏదో ఒక దేశం లేదా మతానికి మద్దతు ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. "నేను అన్ని మతాలను, అన్ని వర్గాల ప్రజలను సమానంగా గౌరవిస్తాను. ఎవరినీ బాధపెట్టేలా నేను ఎప్పుడూ మాట్లాడను" అని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు తనను నమ్మే మిత్రులు, శ్రేయోభిలాషులను బాధకు గురి చేస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి వార్తను నమ్మకూడదని, అసత్య ప్రచారాలను ప్రోత్సహించవద్దని ప్రజలను కోరారు. ఫేక్ న్యూస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. తనికెళ్ల భరణి పోస్ట్ చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు సినీ అభిమానులు, నెటిజన్లు ఆయనకు మద్దతుగా స్పందిస్తూ ఫేక్ న్యూస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం వ్యూస్ కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం ఆగాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

## వన్యప్రాణుల సంరక్షణకు అడవులే ఆధారం....

### ఎఫ్ఎస్ఓ మహమ్మద్ జలీల్ పిలుపు...




మెదక్//మార్చి 03 (ఆకాంక్ష) : వన్యప్రాణుల మనుగడకు అడవులు అత్యంత కీలకమని, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహమ్మద్ జలీల్ పేర్కొన్నారు. 'వరల్డ్ విల్డలైఫ్ డే సందర్భంగా మంగళవారం మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి గ్రామ పంచాయతీలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అటవీ సిబ్బంది కలిసి విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మహమ్మద్ జలీల్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో వన్యప్రాణులకు సురక్షితమైన ఆవాసాన్ని కల్పించడంలో చెట్ల పాత్ర అమూల్యమని తెలిపారు. అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల జీవ వైవిధ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి గ్రామం హరిత గ్రామంగా మారాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి పెద్ద వృక్షాలుగా ఎదిగే వరకు వాటిని సంరక్షించడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని వివరించారు. గ్రామ స్థాయిలో హరిత కార్యక్రమాలు చేపట్టి అడవుల పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలని, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ మానస రాములు మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఉప సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ గ్రామంలో హరిత కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ శ్రీహరి అటవీ శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు శోభారాణి, గబ్బర్ సింగ్, ధనలక్ష్మి, హరిత అధికారులు, వార్డు సభ్యులు రూప విజయ్, నర్సింలు, మహేష్, సోనీ ప్రియా, సావిత్రి, మధు గౌడ్, సత్తెమ్మ, పోచ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యత నిర్వర్తించాలని సంకల్పించారు.


## హన్మకొండలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ క్యాంపస్‌లో విద్యార్థుల ఘర్షణ...

### స్ప్రింగ్‌స్ప్రీ ఈవెంట్‌లో తారాస్థాయికి చేరిన వీడియో వివాదం...




హన్మకొండ//మార్చి 03 (ఆకాంక్ష) : హన్మకొండలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) క్యాంపస్‌లో విద్యార్థులు ఘర్షణకు దిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవలే క్యాంపస్‌లో చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన మరిచిపోక ముందే మరో వివాదం చెలరేగడం కలకలం రేపుతోంది. నిట్‌లో నిర్వహించిన 'స్ప్రింగ్‌స్ప్రీ' కార్యక్రమం సందర్భంగా జరిగిన ఓ ఈవెంట్‌లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థుల మధ్య వివాదం తలెత్తింది. తన వీడియో తీశాడని అనుమానం వ్యక్తం చేసిన ఓ విద్యార్థి, సంబంధిత విద్యార్థిని ఫోన్ చూపించాలని కోరాడు. అయితే తాను వీడియో తీయలేదని చెప్పిన ఆ విద్యార్థి ఫోన్ చూపించకుండా తప్పించు కోవడంతో చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. గత రెండు మూడు రోజులుగా ఈ అంశంపై ఇద్దరి మధ్య మాటామాటలు కొనసాగుతున్నట్లు తెలిసింది. మంగళవారం మరోసారి విషయాన్ని అడగడానికి ఒక విద్యార్థి ప్రత్యర్థి విద్యార్థి హాస్టల్ గదికి వెళ్లగా, అక్కడ మాటల యుద్ధం ఘర్షణగా మారినట్లు సమాచారం. ఇద్దరు విద్యార్థులు పరస్పరం కొట్టుకున్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న నిట్ అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యార్థులను సముదాయించారు. అనంతరం కాజీపేట పోలీస్ స్టేషన్ పోలీసులు క్యాంపస్‌కు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. అయితే సంబంధిత విద్యార్థులు ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు. ఘటన నేపథ్యంలో హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులందరికీ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు నిట్ వర్గాలు వెల్లడించాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలావుండగా క్యాంపస్‌లో కొందరు విద్యార్థులు మద్యం సేవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడంతో కొంతమంది ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కాకతీయ యూనివర్సిటీలో జరిగిన చికెన్ లొల్లి ఘటనపై చర్చలు కొనసాగుతుండగానే నిట్‌లో మరో వివాదం తలెత్తడం విద్యార్థి వర్గాల్లో చర్చనీయాంశమైంది. క్యాంపస్‌లో క్రమశిక్షణ పరిరక్షణపై యాజమాన్యం మరింత దృష్టి సారించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రైలు ఢీ గుర్తుతెలియని యువకుడు దుర్మరణం...



సికింద్రాబాద్//మార్చి 03 (ఆకాంక్ష) : పట్టాల పక్కన నుంచి నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తుతెలియని వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డబిల్‌పూర్ మనోహరాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య మంగళవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది. రైల్వే ట్రాక్ పక్కన నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా అకస్మాత్తుగా వచ్చిన రైలు అతడిని ఢీకొట్టింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. మృతుడి కుడి చేతిపై "అమ్మ" అని పచ్చబొట్టు ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడి వయస్సు సుమారు 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా వేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా సంబంధీకులు ఎవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ...



వికారాబాద్//**మార్చి 03 (ఆకాంక్ష) :** బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గిరిప్రదక్షిణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా జరిగింది. వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని ఈ ప్రసిద్ధ శైవక్షేత్రంలో తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ నెలకొంది.పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గిరిప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాంబండ గిరిని చుట్టుముట్టి సుమారు రెండు కిలోమీటర్ల మేర ప్రదక్షిణ నిర్వహించారు.గిరిప్రదక్షిణ సమయంలో భక్తుల నోటి నుంచి జపించిన "ఓం నమఃశివాయ" పంచాక్షరి మంత్రం గిరి ప్రాంతమంతా మార్మోగింది. భక్తి నినాదాలతో పర్వత ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ గిరిప్రదక్షిణలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.అనంతరం దేవాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మహామంగళ హారతులు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గిరిప్రదక్షిణ నిర్వాహకులు నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తుల సహకారంతో గిరిప్రదక్షిణ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుక ప్రాంతీయ భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందించింది.

## మెదక్ జిల్లాలో రైల్వే అభివృద్ధిపై దృష్టి...

### సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను కలిసిన ఎంపీ రఘునందన్ రావు...



మెదక్//**మార్చి 03 (ఆకాంక్ష) :** మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ ఎంపీ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం సికింద్రాబాద్ రైల్వే నిలయంలో సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులు, ప్రతిపాదిత అభివృద్ధి పనులు, ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాల అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.ప్రస్తుతం వివిధ స్టేషన్లలో జరుగుతున్న నిర్మాణ, విస్తరణ పనుల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పనులు ఆలస్యమవుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని జీఎంను కోరారు.ముఖ్యంగా ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు, శౌచాలయాల మెరుగుదల వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మెదక్ నియోజకవర్గంలో కొత్త రైలు మార్గాలు, అదనపు రైళ్ల నడిపింపు, పలు చిన్న స్టేషన్ల అభివృద్ధి విషయాలపై కూడా చర్చ జరిగింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఎంపీ విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.రైల్వే అభివృద్ధి పనులు పూర్తయితే ప్రాంతీయ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేస్తాయని ఎంపీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం అధికారులకు పలు సూచనలు చేసినట్లు సమాచారం. మెదక్ పార్లమెంట్ పరిధిలో రైల్వే రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని జీఎం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృవియోగం...



నాగర్ కర్నూల్ టౌన్//మార్చి03(ఆకాంక్ష ) : నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి తాలూకాకు చెందిన టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గురుక జైపాల్ యాదవ్ తల్లి మంగమ్మ అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఆమెకు వైద్య చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మంగమ్మ మృతి వార్త తెలిసిన వెంటనే ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో జైపాల్ యాదవ్ నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి ఇది తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సంతాపం తెలిపారు. నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు సైతం మంగమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంగమ్మ మరణంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆమె అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి.

## యూట్యూబ్ లోనూ మోదీనే టాప్ - 3 కోట్లకు పైగా సబ్ స్క్రైబర్లతో రికార్డ్

### ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్ ఫాం యూట్యూబ్ లో మోదీ ఛానల్ సబ్ స్క్రైబర్ సంఖ్య 3 కోట్లు- రెండో స్థానంలో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రేజ్ రోజురోజుకి భారీగా పెరిగిపోతోంది. కొద్దిరోజుల క్రితం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య 10 కోట్లు దాటి, ప్రపంచంలోనే అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయనేతగా రికార్డు సృష్టించారు. అయితే, తాజా మరో రికార్డు కూడా ఆయన సొంతం చేసుకున్నారు. ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్ ఫాం యూట్యూబ్ లో మోదీ ఛానల్ సబ్ స్క్రైబర్ల సంఖ్య 3 కోట్లకు పైగా దాటింది. వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక ఫాలోవర్లు అనుసరించే ప్రపంచ నాయకుడిగా ఆయన నిలిచారు. 2007లో ప్రధాని మోదీ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించగా, ఇప్పటి వరకు ఆయన 33వేలకు పైగా వీడియోలను షేర్ చేశారు. మరోవైపు, 6.6 మిలియన్లతో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో రెండో స్థానంలో ఉన్నారు. అదేవిధంగా అమెరిగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే ప్రధాని మోదీకి ఉన్న సబ్ స్క్రైబర్ ల సంఖ్య ఏడు రెట్లు ఎక్కువ. భారత్ లోనూ ప్రధాని మోదీకి ఇతర రాజకీయ నాయకుల కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కంటే దాదాపు 3 రెట్లు ఎక్కువ సబ్ స్క్రైబర్ లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ రెండింటి కంటే నాలుగు రెట్లు ఎక్కువ మంది సబ్ స్క్రైబర్‌లు ఉన్నారు. ఇన్ స్టాలో మోదీ హవా ఇక ఇన్ స్టా విషయానికొస్తే, ప్రధాని మోదీ 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. గడిచిన దశాబ్ద కాలంలో, ప్రపంచ నాయకులలోకెల్లా ఎక్కువ మంది ఫాలోవర్లను సంపాదించుకున్నారు. ఆయనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు. కాగా, 43.2 మిలియన్ల ఫాలోవర్లతో ట్రంప్ రెండో స్థానంలో ఉన్నారు. ఇక ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో 15 మిలియన్ల మంది ఫాలోవర్లు, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా 14.4 మిలియన్ల మంది ఫాలోవర్లు,

## నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యా కమిషన్ సిఫారసులపై టీచర్స్ జేఏసీ ఆగ్రహం...

### అసంబద్ధ ప్రతిపాదనలు తక్షణమే ఉపసంహరించాలి...

### జిల్లా ఉపాధ్యాయ సంఘాల డిమాండ్...





నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 03 (ఆకాంక్ష) :** నాగర్ కర్నూల్ జిల్లాలోని టీచర్స్ జేఏసీ తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విధాన పత్రంలో ఉన్న అసంబద్ధ సిఫారసులను తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రతిపాదనల్లో కొన్ని అంశాలు ప్రభుత్వ విధానాలకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అనేక సూచనలు ఆచరణ సాధ్యం కానివిగా, విద్యా వ్యవస్థకు హానికరంగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఆక్షేపించారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. విద్యా కమిషన్ ప్రతిపాదించిన విధానాలపై విస్తృతంగా చర్చించి, తమ అభ్యంతరాలను ఏకగ్రీవంగా వెల్లడించారు.మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక్క మండలంలో మూడు లేదా నాలుగు పాఠశాలలే ఉండాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్యగా మారుతుందని సమావేశంలో అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే దూరప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాలకు చేరుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు డ్రాప్‌అవుట్‌లను పెంచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 45 శాతం నుంచి 75 శాతానికి పెంచాలనే సూచన విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచుతుందని, దీని వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిని చదువుపై ఆసక్తి తగ్గే పరిస్థితులు ఏర్పడతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఫలితంగా విద్యార్థుల మధ్య అసమానతలు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన కొన్ని సూచనలు జాతీయస్థాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఈ) నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని సమావేశంలో వెల్లడించారు. శిక్షణా ప్రమాణాలను తగ్గించే విధంగా ఉన్న ప్రతిపాదనలు ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు.వివిధ ప్రవేశ పరీక్షలను రద్దు చేయాలనే ప్రతిపాదన కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు ఊతమిచ్చే చర్యగా అభివర్ణించారు. పోటీ పరీక్షల వ్యవస్థను బలహీనపరచడం వల్ల ప్రతిభావంతులైన పేద విద్యార్థులు నష్టపోయే పరిస్థితులు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.ఒకే క్యాంపస్‌లో 1500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాలలు నిర్వహించాలనే ఆలోచన ప్రాయోగికంగా సాధ్యం కాదని స్పష్టం చేశారు. అంత పెద్ద స్థాయిలో విద్యార్థుల నిర్వహణ, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల అందుబాటు వంటి అంశాలు పెద్ద సవాలుగా మారుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి, అనంతరం పనితీరు ఆధారంగా కొనసాగింపు ఇవ్వాలనే ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది ఉపాధ్యాయుల్లో అస్థిరతను పెంచి, విద్యా నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని విమర్శించారు. అదే విధంగా ఉపాధ్యాయుల వేతనాలు అధికమని తగ్గించాలని సూచించడం అసహేతుకమని, ఉపాధ్యాయుల సేవలను తక్కువగా అంచనా వేయడమేనని అభిప్రాయపడ్డారు.పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేయాలనే ప్రతిపాదన తీవ్ర అన్యాయం అవుతుందని ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఈ పథకం వల్ల వేలాది మంది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారని గుర్తుచేశారు.విద్యా కమిషన్‌లోని పలు సిఫారసులు ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలహీనపరచి, విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా విధానాలను పునర్విమర్శించాలని జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు డాక్టర్ శ్రీధర్ శర్మ, బి.ఇ. విజయ్ కుమార్, బి. రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, లక్ష్మణ్ నాయక్, సిహెచ్ వెంకట్, పచ్చిపాల సుబ్బయ్య, కూరాకుల ఆంజనేయులు, టి. రమేష్, కొంగరి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో హోలీ ఆనందాల కేళి...

### రంగుల సంబరాలతో కళకళలాడిన గ్రామాలు...

### చిన్నారుల కేరింతలతో మార్మోగిన వీధులు...



నాగర్‌కర్నూల్ టౌన్//**మార్చి 03 (ఆకాంక్ష) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. జిల్లా వ్యాప్తంగా చిన్నారులు, యువకులు ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామీణ ప్రాంతాలు రంగుల కాంతులతో కళకళలాడాయి. గ్రామ వీధులన్నీ ఎరుపు, నీలం, పసుపు తదితర రంగులతో ముస్తాబై పండుగ శోభను సంతరించుకున్నాయి. చిన్నారులు చేతుల్లో రంగుల పొడులతో ఒకరిపై ఒకరు చల్లి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల గ్రామాల్లో కూడా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పల్లె వాతావరణంలో చిన్నారుల కేరింతలు ప్రతి వీధిలో మార్మోగాయి. కొంతమంది చిన్నారులు బకెట్లలో రంగు నీళ్లు నింపుకుని స్నేహితులపై చల్లుతూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. మహిళలు, పెద్దలు కూడా పిల్లల ఆనందాన్ని ఆస్వాదిస్తూ వారితో కలిసి హోలీ ఆడారు. ఇళ్ల ముందర రంగవల్లులు వేసి పండుగకు స్వాగతం పలికారు. గ్రామ దేవాలయాల వద్ద యువత ప్రత్యేకంగా కూడి స్నేహ భావంతో హోలీ ఆడారు. డప్పుల శబ్దాలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. హ్యాపీ హోలీ" అంటూ పిల్లలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సోదరభావాన్ని వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో సాంప్రదాయ వేషధారణలో యువకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాయంత్రం వరకు గ్రామాల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు.గ్రామ పెద్దలు హోలీ పండుగ సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. చిన్నారులు రంగుల మధ్య స్నేహాన్ని మరింత బలపరచుకున్నారు. ప్రతి వీధిలో నవ్వులు, కేరింతలు నిండిపోయాయి. గ్రామాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నీటి ట్యాంకుల వద్ద పిల్లలు సరదాగా ఆటలాడారు.పల్లె ప్రాంతాల్లో చెట్ల నీడలో కుటుంబ సభ్యులు కలిసి పండుగను ఆస్వాదించారు. కొన్ని చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి యువత ప్రతిభను ప్రదర్శించారు. హోలీ సందర్భంగా ప్రత్యేక స్వీట్లు, పిండి వంటలు తయారు చేసి ఆతిథ్యాన్ని పంచుకున్నారు. పిల్లలు ఇంటింటికీ వెళ్లి రంగులు రాసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ వాతావరణంలో ప్రకృతి మధ్య జరిగిన ఈ హోలీ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం మీద నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు మండలాల గ్రామాల్లో హోలీ ఆనందాల కేళి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా, ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగ ముగిసింది.

## వైద్య సేవలలో దూసుకుపోతున్న ప్రభుత్వ ఆసుపత్రి...

### ఫిబ్రవరిలో 22,447 ఔట్‌పేషెంట్లకు చికిత్స...



పెద్దపల్లిటౌన్//**మార్చి 03 (ఆకాంక్ష) :** ఒకప్పుడు "నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు" అనే నానుడి వినిపించేది. కానీ కాలం మారింది. ఇప్పుడు "మేమే వస్తాము సర్కార్ దవాఖానకు" అంటూ ప్రజలు ముందుకు వస్తున్నారు. ఈ మార్పుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది డిస్ట్రిక్ట్ హాస్పిటల్ పెద్దపల్లి . ఆధునిక సదుపాయాలు, నాణ్యమైన వైద్య సేవలు, నిపుణుల పర్యవేక్షణతో ఆసుపత్రి రోజురోజుకూ ప్రజల విశ్వాసాన్ని పొందుతోంది.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , ఐఏఎస్, మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు అందిస్తున్న సహకారం, మార్గదర్శకత్వంతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ నిరంతర పర్యవేక్షణలో ఆసుపత్రి అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.గత ఫిబ్రవరి నెలలో ఆసుపత్రిలో మొత్తం 22,447 మంది ఔట్‌పేషెంట్లు వైద్య సేవలు పొందారు. అందులో జనరల్ మెడిసిన్ విభాగంలో 9,758 మంది, జనరల్ సర్జరీలో 660 మంది, చిన్నపిల్లల విభాగంలో 4,263 మంది, గైనకాలజీ విభాగంలో 3,364 మంది, ఆర్థో విభాగంలో 410 మంది, కంటి విభాగంలో 1,509 మంది, ఈఎన్‌టి విభాగంలో 675 మంది, చర్మ విభాగంలో 1,039 మంది, దంత విభాగంలో 574 మంది చికిత్స పొందారు.అదే విధంగా 1,872 మంది ఇన్‌పేషెంట్లుగా చేరి వైద్య సేవలు పొందారు. వీరిలో జనరల్ మెడిసిన్ విభాగంలో 849 మంది, జనరల్ సర్జరీలో 50 మంది, చిన్నపిల్లల విభాగంలో 433 మంది, గైనకాలజీ విభాగంలో 273 మంది, ఆర్థో విభాగంలో 90 మంది, కంటి విభాగంలో 174 మంది చికిత్స పొందారు. శస్త్రచికిత్సల విషయంలోనూ ఆసుపత్రి గణనీయమైన పురోగతి సాధించింది. ఆర్థో విభాగంలో 54 శస్త్రచికిత్సలు, జనరల్ సర్జరీలో 81, కంటి విభాగంలో 164, చెవి-ముక్కు-గొంతు విభాగంలో 25, దంత విభాగంలో 409 శస్త్రచికిత్సలు నిర్వహించారు. ప్రత్యేకంగా 8 లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, ఒక యూరాలజీ శస్త్రచికిత్స, 9 రూట్ కెనాల్ చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు.గత నెలలో మొత్తం 184 ప్రసవాలు నిర్వహించగా, 27,859 ల్యాబ్ పరీక్షలు చేశారు. అదేవిధంగా 2,062 అల్ట్రాసౌండ్ స్కానింగులు, 133 టిఫ్ఫా స్కానింగులు, 722 ఈసీజీలు, 255 టూ డీ ఎకో పరీక్షలు, 1,880 ఎక్స్‌రేలు, 724 ఫిజియోథెరపీ సేవలు అందించారు. నవజాత శిశువులకు ఇప్పటివరకు దాదాపు 700 మందికి చికిత్స అందించారు. అలాగే 308 ఆరోగ్యశ్రీ సేవలు కూడా విజయవంతంగా అమలు చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అన్ని రకాల వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ఎక్కడైనా సేవల విషయంలో ఇబ్బందులు ఎదురైతే లేదా పేషెంట్ సర్వీస్‌పై సూచనలు, సలహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు విశ్వాసంతో వినియోగించుకోవడం ద్వారా సమగ్ర ఆరోగ్య సాధన సాధ్యమవుతుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.



## మెదక్ జిల్లాలో హోలీ పండగ రోజు విషాదం..

### స్నానానికి వెళ్లి యువకుడు మృతి...



మెదక్//**మార్చి 03 (ఆకాంక్ష) :** మెదక్ జిల్లాలో హోలీ పండగ ఆనందాలు కాసేపట్లోనే విషాదంగా మారిన ఘటన చోటు చేసుకుంది. మండలంలోని రుద్రారం గ్రామంలో హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఓ యువకుడు చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందడంతో గ్రామంలో శోకసంద్రం నెలకొంది.గ్రామానికి చెందిన కర్రే మహేందర్ (22) మంగళవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామంలోని చెరువుకు వెళ్లాడు. హోలీ పండగ సందర్భంగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపిన అనంతరం స్నానానికి దిగిన మహేందర్ అనుకోకుండా లోతైన నీటిలోకి వెళ్లి మునిగిపోయాడు. ఈ విషయం గమనించిన స్నేహితులు, స్థానికులు వెంటనే అతన్ని రక్షించేందుకు ప్రయత్నించారు. చెరువులోకి దిగి తీవ్రంగా శ్రమించి ఒడ్డుకు తీసుకువచ్చినా అప్పటికే మహేందర్ ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు.యువకుడి మృతితో రుద్రారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఘటనాస్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. మహేందర్ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావం కలవాడని, ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించే వాడని గ్రామస్తులు భావోద్వేగంతో తెలిపారు. ఇంత చిన్న వయసులోనే అతడు మృతి చెందడం గ్రామ ప్రజలను కలచివేసింది. సమాచారం అందుకున్న ఎస్సై నారాయణ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.హోలీ పండగ రోజు చోటుచేసుకున్న ఈ దుర్ఘటనతో గ్రామంలో పండగ వాతావరణం ఒక్కసారిగా విషాదంగా మారింది. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. గ్రామస్తులు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చెరువుల వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాకు 1772 డోసుల హెచ్‌పీవీ టీకాల కేటాయింపు...

### త్వరలో టీకా కార్యక్రమానికి శ్రీకారం...



నాగర్‌కర్నూల్//**మార్చి 03 (ఆకాంక్ష) :** మహిళల ఆరోగ్య రక్షణ దిశగా కీలకమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లాలో సన్నాహాలు పూర్తి దశకు చేరుకున్నాయి. జిల్లాకు మొదటి విడతగా 1772 డోసుల హెచ్‌పీవీ టీకాలు కేటాయించబడినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌కు టీకాలు చేరిన సందర్భంగా డీఎంహెచ్‌వో డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యంగా బాలికలు మరియు యువతుల్లో గర్భాశయ ముఖ కేన్సర్ నివారణకు ఈ టీకా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. హెచ్‌పీవీ వైరస్ వల్ల మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఈ టీకా ద్వారా ఆ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు డీఎంహెచ్‌వో వివరించారు.మొదటి విడతలో జిల్లా ఆసుపత్రి మరియు సివిల్ ఆసుపత్రుల్లో టీకా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్ని మండల కేంద్రాల ప్రభుత్వ ఆసుపత్రులకు విస్తరించనున్నట్లు స్పష్టం చేశారు. టీకా పంపిణీ, నిల్వ, నిర్వహణపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇవ్వబడినట్లు చెప్పారు.జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లో టీకాలను స్వీకరించే కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ దామగట్ల కుమార్ సహా వైద్య సిబ్బంది పాల్గొన్నారు. టీకాల భద్రత, సరైన ఉష్ణోగ్రతలో నిల్వపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజలు అపోహలకు లోనుకాకుండా వైద్యుల సూచనల మేరకు హెచ్‌పీవీ టీకాను స్వీకరించాలని, బాలికల ఆరోగ్య రక్షణలో తల్లిదండ్రులు ముందుండాలని డీఎంహెచ్‌వో డా. రవి కుమార్ నాయక్ పిలుపునిచ్చారు.